# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | శుక్రవారం, 30- ఆగష్టు - 2024 | సంపుటి : 16 | సంచిక : 34 | పేజీలు 09 | వెల : 6/-


## కెసిఆర్‌ను కలిసిన కవిత



- కవితను చూసి కేసీఆర్ భావోద్వేగం
- ఎర్రవల్లి గెస్ట్‌హౌస్‌కు ఎమ్మెల్సీ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బెయిల్‌పై విడుదలైన బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత గురువారం తన తండ్రి, బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కెసిఆర్‌ను ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో కలిశారు. తన భర్త అనిల్, కుమారుడు ఆదిత్యతో ఎర్రవెల్లి ఫాంహౌస్‌కు వెళ్లిన కవితకు, ఎర్రవల్లి గ్రామస్థులు మంగళహారతి పట్టి ఘనస్వాగతం పలికారు. అనంతరం కవిత తన తండ్రి కెసిఆర్ పాదాలకు నమస్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఐదు నెలల తర్వాత కుమార్తెను చూసి కెసిఆర్ భావోద్వేగానికి గురయ్యారు. బిడ్డను ఆప్యాయంగా అక్కున చేర్చుకుని ఆశీర్వదించారు. కవితను చూసి కెసిఆర్ ఆనందంతో ఉప్పొంగారు. కెసిఆర్ నివాసానికి కవిత వెళ్లడంతో అక్కడ సంతోషాలు వెల్లివిసిసాయి. తమ అధినేత సంతోషంలో భాగస్వామ్యులైన సిబ్బంది, కార్యకర్తలు సంబురాలు చేసుకున్నారు. కవిత రాక ఎర్రవెల్లిలోని కెసిఆర్ నివాసం కోలాహలంగా మారింది. తన తండ్రి కెసిఆర్‌ను ఆలింగనం చేసుకున్న ఫోటోను కవిత తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసారు. కవిత వెంట మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఎంఎల్ఎ పాడి కౌశిక్‌రెడ్డి, పార్టీ నేతలు జీవన్‌రెడ్డి, ఇతర నేతలు ఉన్నారు.

## హైదరాబాద్ ఇమేజ్ పెంచేలా గణేష్ ఉత్సవాలు

- అనుమతులు తీసుకున్న మండపాలకు ఉచిత విద్యుత్
- అధికారులు, మండప నిర్వాహకులు సమన్వయంతో ముందుకు సాగాలి
- సుప్రీంకోర్టు నిబంధనలు పరిగణనలోకి తీసుకోవాలి
- గణేష్ ఉత్సవ సమితి సమీక్షలో సీఎం రేవంత్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

హైదరాబాద్ తొలి నుంచి మత సామరస్యానికి, ప్రశాంతతకు పేరు పొందిందనీ, ఆ ఇమేజ్‌ను మరింత పెంచేలా గణేష్ ఉత్సవాల నిర్వహణ ఉండాలనీ, ఇందుకోసం ఉత్సవ కమిటీలు, మండప నిర్వాహకులు, ప్రభుత్వ అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. గణేష్ ఉత్సవాల నిర్వహణపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మూడు ప్రధాన అంశాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. మండపాల ఏర్పాటు, తొమ్మిది రోజుల ఉత్సవాల నిర్వహణ, నిమజ్జనానికి సంబంధించి మండప నిర్వాహకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని



సూచించారు. ప్రభుత్వం తరపున పోలీసు, జీహెచ్ఎంసీ, ఆర్ అండ్ బీ, నీటి పారుదల శాఖ, విద్యుత్ శాఖతో పాటు ఇతర ముఖ్య శాఖల అధికారులు సైతం మండప నిర్వాహకులతో సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఎక్కడ ఎటువంటి లోటుపాట్లకు తావివ్వద్దని హెచ్చరించారు. జోన్ల వారీగా ఉన్నతాధికారులకు బాధ్యతలు అప్పగించాలనీ, ఉత్సవ కమిటీ సభ్యులు, మండప నిర్వాహకులతో సమన్వయం చేసుకుంటూ శాంతియుతంగా ఉత్సవాలు, నిమజ్జనం కొనసాగేలా చూడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఏ అధికారి ఏ జోన్‌లో బాధ్యతల్లో ఉన్నారు.. ఆయా ప్రాంతాల్లో ఉత్సవ కమిటీ ప్రముఖులు, మండపాల బాధ్యులు అన్నింటి వివరాలు సమగ్రంగా ఉండాలని సూచించారు. ఔటర్ రింగు రోడ్డు పరిధిలో గతేడాది 1.50 లక్షల విగ్రహాలు ఏర్పాటు చేశారనే లెక్కలున్నాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ముందుగా మండప నిర్వాహకులు ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్‌లోనో అనుమతులు తీసుకోవాలనీ, అలా తీసుకోవడం వల్ల ఆయా ప్రాంతాల్లో

మిగతా 6లో..

## యాదాద్రి జిల్లాలో కనుమరుగైపోయిన కుంటలు



- అధికారుల పర్యవేక్షణ లోపం.. చెరువులు,నాలాల భూముల కబ్జా చేసిన అక్రమార్కులు.
- భువనగిరి పెద్ద చెరువు ఎఫ్‌టిఎల్ పరిధిలో ఇంక్రీడియబుల్ ఇండియా కబ్జా..
- చెరువు మధ్యలో వేలిసిన రోడ్లు.. నీటి మట్టాన్ని ఆపేందుకు కట్టలు
- భువనగిరి పెద్ద చెరువు 240 ఎకరాలు..
- ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ పరిధిలో వెలసిన ప్లాట్లు
- చెరువు శిఖం భూమిలో అని సంబంధిత అధికారుల అనుమతులు చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు
- చారిత్రాత్మక మదీనా చెరువు మాయం
- యాదాద్రి జిల్లాకు హైడ్రా సంస్థ విస్తరించాలని ప్రజల డిమాండ్

8లో..

## పేదల ఇళ్లను కూల్చితే ఊరుకోబోం..

### రాష్ట్రానికి తొలి సీఎంలా రేవంత్ పోజు: ఈటల

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

పేదల ఇళ్లను కూల్చి వేస్తే ఊరుకోబోమని ఎంపీ ఈటల రాజేందర్ హెచ్చరించారు. గురువారం ఓల్డ్ బోయినపల్లి డివిజన్‌లోని హస్మత్‌పేట బోయిన చెరువును ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఈటల మీడియాతో మాట్లాడారు. రాష్ట్రం ఏర్పడి 70 ఏళు దాటినా.. ఇవాళే రాష్ట్రం ఏర్పడినట్లుగా.. మొదటి సీఎం తానే అయినట్లుగా రేవంత్‌రెడ్డి పోజు కొడుతున్నాడని విమర్శించారు. ఎన్ కన్వెన్షన్‌ను, ఒకటో రెండో పెద్దవాళ్ల నిర్మాణాలను కూల్చి.. వందలాది మంది పేదలకు నోటీసులు ఇవ్వడం సరికాదని అన్నారు. హస్మత్‌పేట్ చెరువు పక్కన ఇళ్లు కట్టుకున్న 125 మందికి, అల్వాల్ చెరువు సమీపంలో ఉన్న 120 మందికి నోటీసులు ఇవ్వడంతో వారంతా కన్నీరుమున్నీరవుతున్నారని చెప్పారు. వారంతా 40 ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నారని తెలిపారు. రేవంత్‌రెడ్డి గొప్ప ప్రగతి కాముకుడని.. ఆయన మాత్రమే రాష్ట్రాన్ని కాపాడగలరని ప్రొఫెసర్ నాగేశ్వర్ లాంటివారు పొగుడుతున్నారని.. వారికి చెరువు పక్కన ఉన్న పేదోళ్ల కన్నీళ్లు తెలుసా..? అని ఈటల ప్రశ్నించారు.





## 21న ఓటర్ల తుది జాబితా

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం ఓటర్ల జాబితా తయారీలో జిల్లా అధికార యంత్రాంగం నిమగ్నం కావాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్(ఎస్ఇసి) పార్థసారథి ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు, జిల్లా, డివిజన్ పంచాయతీ అధికారులు, ఇఆర్ఇలతో గురువారం ఎస్ఇసి పార్థసారథి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కేంద్ర ఎన్నికల కమిషన్ పంపించిన అసెంబ్లీ ఓటరు జాబితాల ఆధారంగా పంచాయతీలు, వార్డుల వారీగా ఓటరు జాబితా సిద్ధం చేయాలని తెలిపారు. సెప్టెంబరు 6 నాటికి ముసాయిదా ఓటర్ల జాబితాలు తయారు చేసి, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి సూచనలు స్వీకరించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన ర్ తెలిపారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులన్నీ జాగ్రత్తగా సిఇఒ నిబంధనల మేరకు పూర్తి చేసి సెప్టెంబరు 21న తుది జాబితా ప్రచురించాల ని పార్థసారథి ఆదేశించారు. ఎవరైనా అర్హులైన ఓటర్లు తమ పేర్లను గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితాలో చేర్చుకోవాలన్నా, ఎవరైనా ఓటరు గ్రామ పంచాయతీ ఓటరు జాబితాలో కొనసాగించడానికి అభ్యంతరాలు ఉన్నా నిర్ధేశించిన ఫారంలలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. సంబంధిత ని యోజకవర్గంలో ఆ ఓటరు చేర్పు, తొలగింపు జరిగిన తర్వాతనే గ్రామ పంచాయతీ ఓటరు జాబితా ను పరిగణలోకి తీసుకుంటామని స్పష్టం చేశారు. ఓటరు జాబితా సిబ్బంది తర్వాత వార్డుల వారీగా పోలింగ్ సిబ్బంది నియామకం, శిక్షణ తదితర అంశాలు ఉంటాయని వివరించారు. ఎన్నికల అ క్రమాలపై ప్రజలు ఫిర్యాదు చేసేందుకు తయారు చేసిన గ్రీవెన్స్ మాడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి ప్రారంభించారు. ఈ మ్యాడ్యూల్ ద్వారా ఎన్నికల ప్రక్రియలో జరిగే అవకతవకలు, నిబంధనల ఉల్లంఘనలపై సాధారణ పౌరులు ఫి ర్యాదు చేయవచ్చని అన్నారు. ఆ ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుని ఫిర్యాదుదారునికి తెలియజేస్తారని తెలిపారు.


## సాగర్ గేట్లన్నీ ఎత్తివేత..

### ప్రాజెక్టుకు 3,48,235 క్యూసెక్కుల ఇన్ ఫ్లో

### కృష్ణా జలాశయాలకు పెరుగుతున్న వరద

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

పరీవాహక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో కృష్ణానదికి భారీగా వరద వస్తోంది. గద్వాల జిల్లాలోని జూరాల ప్రాజెక్టులోకి 2,94,000 క్యూసెక్కులు, శ్రీశైలం జలాశయానికి 2,86,434 క్యూసెక్కుల వరద వస్తోంది. శ్రీశైలం ప్రాజెక్టు 10 గేట్లను 10 అడుగుల మేర ఎత్తి 2,79,830 క్యూసెక్కులను వదులుతున్నారు. నాగార్జున సాగర్‌కు 3,48,235 క్యూసెక్కుల వరద వస్తోంది. దీంతో 26 గేట్లల్లో 14 క్రస్ట్ గేట్లను 10 అడుగుల మేర, 12 గేట్లను ఐదు అడుగుల మేర ఎత్తి 3,07,382 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఇక, గోదావరిపై ఉన్న మేడిగడ్డ బ్యారేజీకి 1.93 లక్షలు, సమ్మక్క బ్యారేజీకి 2.52 లక్షలు, సీతమ్మసాగర్‌కు 2.76 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా.. వచ్చిన నీటిని వచ్చినట్లే దిగువకు వదులుతున్నారు. శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టుకు 7534 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
30-08-2024
2

## ఘనంగా అయేషా ఫాతిమా జన్మదిన వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బీఆర్ఎస్ పార్టీ బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ అమిర్ సతీమణి అయోషా ట్రస్ట్ వ్యవస్థపకులు అయేషా ఫాతిమా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని18, 24 వార్డులలో గల ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. పట్టణ అధ్యక్షులు రవీందర్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బెంజర్ గంగారాం ల చేతుల మీదుగా విద్యార్థులకు స్కూల్ బాగ్లు అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రవీందర్ యాదవ్ మాట్లాడుతూ అయేషా ఫాతిమా తన ట్రస్ట్ ద్వారా ఎంతో మంది పేదలకు అండగా ఉన్నారని కొనియాడారు. గత ఏడాది 1500 మంది నిరుపేదలకు సైకిళ్లు పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సుధారాణి, నాయకులు ముబిన్ ఖాన్, అహ్మద్, నాగుల రవిశంకర్ గౌడ్, సాగర్, నసీర్, ప్రవీణ్ నాయక్, నరేష్ కుమార్, దేవ తదితరులు పాల్గొన్నారు.

## గిరిరాజ్ కాలేజ్ క్రికెట్ విజేతలుగా లైఫ్ సైన్స్ మిక్స్డ్ గ్రూప్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గిరిరాజు కళాశాలలో నిర్వహించిన టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నీలో లైఫ్ సైన్స్ మిక్స్డ్ గ్రూప్ జట్టు విజయం సాధించింది. హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్చంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని అంతర్జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా గిరిరాజ్ ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులను వివిధ గ్రూపులలో విభజించి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నీ నిర్వహించారు. ఈ కాలేజీలో చదువుతున్న ఫస్ట్ ఇయర్ విద్యార్థులలో ఫిజికల్ సైన్స్, లైఫ్ సైన్స్, ఆర్ట్స్ గ్రూప్, కామర్స్ గ్రూపులుగా విభజించి మ్యాచులు నిర్వహించారు. ఇందులో లైఫ్ సైన్స్ కంబైన్డ్ గ్రూపు విజేతలుగా నిలిచి ఛాంపియన్షిప్ సాధించగా కామర్స్ గ్రూప్ రన్నర్ అప్ గా నిలిచింది. ఈ పోటీల ప్రారంభోత్సవానికి ప్రిన్సిపల్ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జట్టు సభ్యులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు, అనంతరం గెలుపొందిన విజేతలను అభినందించారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ బాలమణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నిర్వాహన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ బోధన్ నగర కమిటి ఎన్నిక



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఇందూర్ జిల్లా బోధన్ నగర నూతన కమిటీ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెండు విభాగ్ ల సంఘటన కార్యదర్శి రాజు సాగర్ ఆధ్వర్యంలో 2024 -2025 సంవత్సరానికి గాను గురువారం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. బోధన్ నగర కార్యదర్శిగా నూనెల కూనల్, ఉపాధ్యక్షులుగా నరేష్ , ప్రణయ్, మనోజ్, శ్రీధర్, సంయుక్త కార్యదర్శులు గా రవితేజ, శివసాత్విక్, వెంకట్ అరుణ్, సోషల్ మీడియా కన్వీనర్లు గా విషాల్, ఓంకార్, కన్వీనర్ నరసింహ, కన్వీనర్ శ్రీకాంత్, హాస్టల్ కన్వీనర్లు రామ్, వివేక్, సిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ హనుమాన్, జీవన్, చందు, చరణ్, మనోజ్, స్పోర్ట్స్ కన్వీనర్లుగా అరవింద్, శివకుమార్, రాకాసిపేట జోన్ ఇంచార్జిలుగా సంజీవ్, సరత్, సరస్వతి నగర్ జోనల్ ఇంచార్జిలుగా ఫీలిప్, వైబావ్, అంబేద్కర్ జోనల్ ఇంచార్జుగా మహేష్, నవదీప్ లు ఎన్నుకోబడ్డారు. ఈ సందర్బంగా రాజు సాగర్ మాట్లాడుతూ దేశంలోనే అతి పెద్ద స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఏబీవీపీ సంస్థ అని, సంస్థలో పనిచేసే ప్రతి ఒక్క కార్యకర్త నిస్వార్థంగా సమాజం కోసం పనిచేస్తూ విద్యారంగ సమస్యల పట్ల అలుపెరుగని పోరాటం చేస్తారని కొనియాడారు. సమాజ హితం కోసం, దేశం కోసం పనిచేసే సంస్థ ఏబీవీపీ అని, ఈ సంస్థలో ప్రతి ఒక్కరికి స్థానం ఉంటుందని, ప్రతి ఒక్కరూ సమాజం కోసం పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రముఖ్ ఈశ్వర్, ఇందూర్ విభాగ్ కన్వీనర్ కైరి శశిందర్, పూర్వ రాష్ట్ర ఉపాధ్యక్షులు సూర్యకుమార్, రాష్ట్ర వనవాసి ప్రముఖ్ లక్ష్మణ్ చౌహన్ తదితరులు పాల్గొన్నారు.

## సార్వజనిక్ గణేష్ ఉత్సవ కమిటీ ఎన్నిక



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలోని నయాబాది సార్వజనిక్ గణేష్ నూతన ఉత్సవ కమిటీ ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా గురువారం గణేష్ మండపం కొరకు పర్మినెంట్ షెడ్ వేయడం కొరకు భూమి పూజ నిర్వహించారు.సార్వజనిక్ అధ్యక్షులుగా దువ్వ మహేష్,ఉపాధ్యక్షుడు మీసాల రాఘవేంద్ర శంకర్చారి, లక్కీ,వీరేందర్,నవీన్,మల్లేష్, వంశీలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ శంకర్ నాయుడు, భుజంగలింగం, ఎల్లాగౌడ్, కందగట్ల రామచందర్, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కావాలి

### రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి

### వీ.సీ ద్వారా కలెక్టర్లు, అధికారులకు దిశానిర్దేశం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సమాయత్తం కావాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి. పార్థసారథి సూచించారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా క్షేత్రస్థాయిలో ఎన్నికల ప్రక్రియ ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. గురువారం ఆయన జిల్లా కలెక్టర్లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, జెడ్పీ సీఈఓలు, డీపీఓలు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా స్టేట్ ఎలక్షన్ కమిషనర్ పార్థసారథి మాట్లాడుతూ, వచ్చే నాలుగైదు నెలల వ్యవధిలో స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ముందుగా మూడు దశలలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని, అనంతరం ఎంపీటీసీ, జెడ్పిటీసీ ఎన్నికలు, చివరగా మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయని వెల్లడించారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై పకడ్బందీగా దృష్టిని కేంద్రీకరించాలని, జిల్లా ఎన్నికల అధికారులైన కలెక్టర్లు ఏర్పాట్లను నిశితంగా పర్యవేక్షణ జరపాలని సూచించారు. శాసనసభ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే, పార్టీలకు అతీతంగా జరిగే స్థానిక సంస్థల ఎన్నికలు సున్నితత్వంతో కూడుకుని ఉంటాయని, ఏమాత్రం అజాగ్రత్తకు తావివ్వకుండా, ఎలాంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కమిషనర్ హితవు పలికారు. ఓటరు జాబితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వంటి ప్రక్రియలను తక్షణమే చేపట్టి నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలన్నారు. సెప్టెంబర్ 6న ఓటరు జాబితా డ్రాఫ్ట్ నోటిఫికేషన్ వెలువరించి అభ్యంతరాలు స్వీకరించాలని, సెప్టెంబర్ 21న తుది ఓటరు జాబితాను వెలువరించాల్సి ఉంటుందన్నారు. తుది ఓటరు జాబితాను వెలువరించడానికి ముందే క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, ఏవైనా మార్పులు, చేర్పులకు సంబంధించిన అభ్యర్థనలు వస్తే వాటిని పరిశీలించి ఓటరు జాబితాలో చేర్చే అధికారం కేవలం ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు మాత్రమే ఉంటుందని స్పష్టం చేశారు. ఏ చిన్న పొరపాటుకు కూడా ఆస్కారం లేకుండా ప్రతీ దశలోనూ జాగ్రత్తలు తీసుకోవాలని, నిర్లక్ష్యానికి తావివ్వకూడదని జాగ్రత్తలు సూచించారు. పంచాయతీరాజ్ చట్టం - 2018తో పాటు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన నిబంధనలపై పూర్తి అవగాహన ఏర్పరచుకోవాలని, ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు క్రియాశీలక పాత్ర పోషించాలని తెలిపారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఉన్న ఓటరు జాబితాను గ్రామ పంచాయతీల వారీగా రూపొందించుకోవాలని, అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుంచి గల్లంతు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై చర్చించాలనిన్నారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తిస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో, పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిపించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఎన్నికల కమిషనర్ పార్థసారథి సూచించారు. ఎంపిడిఓలు తమతమ మండలాల పరిధిలోని పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి వాటి స్థితిగతులను పరిశీలించేలా చూడాలన్నారు. ఒక్కో పోలింగ్ కేంద్రం పరిధిలో 600 వరకు ఓటర్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఓటర్ల సంఖ్య 650 దాటితే అదనపు పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. ఒక వార్డులోని ఓటరుకు మరో వార్డులో ఓటు హక్కు ఉండకుండా జాగ్రత్త వహించాలని, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్ల ఓటు ఒకేచోట ఉండేలా ఓటరు జాబితాను నిశితంగా పరిశీలించాలన్నారు. ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, ప్రతిఒక్కరు తమతమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, అలసత్వాన్ని ఎంతమాత్రం ఉపేక్షించబోమని కమిషనర్ స్పష్టం చేశారు. బ్యాలెట్ బాక్సులు, ఇతర ఎన్నికల సామాగ్రిని సమకూర్చుకోవాలని, ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన పోలింగ్ సిబ్బందిని గుర్తించి, వారికి శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని, ర్యాండమైజెషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలలో విధులను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా పంచాయతీ కార్యాలయాలతో పాటు మండల స్థాయిలోనూ ప్రత్యేకంగా ఎలక్షన్ సెల్ లను నెలకొల్పి, ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించేలా చూడాలని ఎన్నికల కమిషనర్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ అంకిత్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, జెడ్పి సీఈఓ ఉష, డీపీఓ తరుణ్ కుమార్, ఆర్డీఓలు , రాజాగౌడ్, రాజేశ్వర్ పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో స్థానిక చంద్రశేఖర్ కాలనీలో గల ప్రభుత్వ ఉన్నత కుమార్ గల్లి పాఠశాలలో విద్యార్థులకు తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాల పోటీలను ఏర్పాటు చేశారు. క్లబ్ అధ్యక్షుడు బిరెల్లి విజయరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ మాజీ అధ్యక్షుడు చిలక ప్రకాష్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మన రాష్ట్రీయ, జాతీయ విశిష్ట రోజులను విద్యార్థులకు తెలియపరిచేలా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఇలా ప్రతి ప్రత్యేకమైన రోజును విద్యార్థులకు తెలిసేలా చూడాలని ఉపాధ్యాయులను కోరారు. వీటివల్ల విద్యార్థులకు మన సంస్కృతి సాంప్రదాయంపై పట్టు వస్తుందన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ నిజామాబాద్ కార్యదర్శి గంగారెడ్డి, కోశాధికారి భరత్ పటేల్, సభ్యులు తులసీ దాస్పటల్, ఆకుల అశోక్, జ్ఞాన ప్రకాష్, శ్యామ్ ఆగర్గర్వాల్, పాఠశాల హెచ్ఎం రమాదేవి, పిఈటి నాగరాజ్, చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

## పెండింగ్ డిఎలను వెంటనే విడుదల చేయాలి




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిన నాలుగు డిఏలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్%డ% రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా కార్యవర్గం డిమాండ్ చేసింది. గురువారం జిల్లా అధ్యక్షుడు కే. రామ్మోహన్రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు భోజారావు మాట్లాడుతూ ఇప్పటివరకు నాలుగు డిఏలు రెండు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్నాయని, దీని మూలంగా రిటైర్డ్ ఉద్యోగులు ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా పిఆర్సి కమిటీని వెంటనే రిపోర్టు విడుదల చేసేలా 30%తో ఫిట్మెంట్ చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. మదన్మోహన్, జిల్లా కోశాధికారి ఈ.విల్. నారాయణ, ఉపాధ్యక్షుడు లావు వీరయ్య, జిల్లా నాయకులు వెంకట్రావు, శిర్ప హనుమాన్లు, దీన సుజాన, ప్రసాద్ రావు, రాధాకృష్ణ, సిర్ప లింగం తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లాసంగా ఉత్సాహంగా అంతర్జాతీయ క్రీడా దినోత్సవ క్రీడ పోటీలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

అంతర్జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలు ఉల్లాసంగా ఉత్సాహంగా కొనసాగాయి. జిల్లా యువజన క్రీడల అధికారి జే. ముత్తన్న ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ మైదానంలో ఈ క్రీడా పోటీలు నిర్వహించారు. వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులలో మహిళలకు, పురుషులకు వేరువేరుగా వాలీబాల్, రన్నింగ్ రేస్, టగ్ ఆఫ్ వార్, గని బ్యాగ్ జంపింగ్ రేస్ తోపాటు వివిధ క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు అలుకా కిషన్ ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. వివిధ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపునే లక్ష్యంగా చేసుకొని తమదైన శైలిలో పోటీపడుతూ ప్రత్యర్థులను ఓడించే విధంగా పూర్తిస్థాయిలో కృషి చేశారు. ఈ క్రీడా పోటీలలో రోజంతా ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో నాయకులు సంఘం అమృత్ కుమార్, నేతికుంట శేఖర్, పోల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు ఫిజికల్ డైరెక్టర్లు విజయ్ కుమార్ మోరే, ఈశ్వర్, గణేష్, యాకూబ్, అనురాధ, కల్పన, శ్యామల తదితరులు నిర్ణయితలుగా వ్యవహరించారు.



## తెలుగు భాషా దినోత్సవం జరుపుకోవడం గొప్ప ప్రేరణగా నిలిచింది

### సిర్పూర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ

## పాఠశాలలో ఘనంగా తెలుగు భాషాదినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

వ్యవహార భాషోద్యమ పితామహులు గిడుగు రామమూర్తి అనీ, వారి స్ఫూర్తితో తెలుగు భాషా దినోత్సవాన్ని తమ పాఠశాలలో జరుపుకోవడం, విద్యార్థులకు గొప్ప ప్రేరణగా నిలిచిందని సిర్పూర్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. సత్యనారాయణ అన్నారు. సిర్పూర్ ఉన్నతపాఠశాలలో ఘనంగా గిడుగు రామమూర్తి పంతులు జన్మదినోత్సవాన్ని జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.., గిడుగు వారు వ్యవహారభాష సాధన కోసం చేసిన భాషోద్యమాన్ని కొనియిడారు. మాతృభాషను మాతృ సంస్కృతి ఎవరూ మరువద్దని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో మంచి కార్యక్రమాలను ఏర్పాటు చేసిన తెలుగు ఉపాధ్యాయుడు డాక్టర్ కాసర్ల నరేశ్ రావును అభినందించారు. ఈ సభలో గిడుగు రామమూర్తి జీవితం- భాషోద్యమం నేటి తరానికి తెలుగుభాష అవసరం గురించి కాసర్ల ప్రసంగించారు. ఈ దినోత్సవాన్ని పురస్కరించుకొని సిర్పూర్ పాఠశాలలో విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించి బహీమతులను అందజేసారు. పద్యధారణ పోటీలో విద్యార్థులు అక్షయ, కృతిక, తబస్సుమ్ , వేగవంతమైన పద్యప్రదర్శనలో హిందూశ్రీ, తబస్సుమ్, అక్షయ, పద్యాన్ని అటునుంచి చెప్పే పోటీలో, తబస్సుమ్, అక్షయ, కృతిక, రెండు నిమిషాలు తెలుగులోనే మాట్లాడ్డం పోటీలో మాధురి, గాయత్రి, హరిణీ, అంకిత్ గెలుపొందినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యామల, మోహన్, గాయత్రి, వందన, అక్బర్ బాషా, డాక్టర్ హాజారే శ్రీనివాస్, లలిత, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 30-08-2024


# విద్యుత్ అమరవీరుల పోరాట స్ఫూర్తితో

**వాగ్దానాల అమలుకై పోరాడుదాం... సీపీఐ (ఎం-ఎల్ )**

**మాస్ లైన్ బోధన్ డివిజన్ కార్యదర్శి డి రాజేశ్వర్**



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలం పోచారం గ్రామంలో గురువారం సిపిఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ ఆధ్వర్యంలో 2000 సంవత్సరంలో విద్యుత్ ఉద్యమంలో అమరులైన రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్ రెడ్డిలకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాస్ లైన్ బోధన్ డివిజన్ కార్యదర్శి డి రాజేశ్వర్, గుమ్ముల గంగాధర్‌లు మాట్లాడుతూ.. నేటికీ 24 సంవత్సరాల నాడు ఆనాటి చంద్రబాబునాయుడు పాలనలో ఆయన ప్రపంచ బ్యాంకు ఏజెంట్గా మారి రాష్ట్ర ప్రజానీకంపై కరెంటు చార్జీలను విపరీతంగా పెంచితే వాటికి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని కూడా కలుపుకొని గ్రామస్థాయి నుండి దశల వారీగా ఉద్యమం ఉధృతమైందని అది ఆగస్టు 28నాడు హైదరాబాదుకు లక్షలాదిమంది తరలి వెళ్లారని ట్యాంక్ బాండ్ నుండి బషీరుద్దీన్ బాబుఖాన్ ఎస్టేట్ వైపు వెళుతుండగా అక్కడ ఫ్లైఓవర్ వద్ద పోలీసులతో లాఠీ చార్జీ, వాటర్ కెనాన్లతో దాడి,రబ్బర్ బుల్లెట్లతో,మరియు ఫైరింగ్ చేశారని దానిలో రామకృష్ణ బాలస్వామి విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు అమరులయ్యారని అట్టి ఉద్యమముతో నాటి నుండి నేటి వరకు కరెంటు చార్జీలు పెంపుదల ఆగిందని వారు గుర్తు చేశారు. అదే పోరాటస్ఫూర్తితో నేడు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాల అమలుకై పోరాడాలని పిలుపునిచ్చారు. పింఛన్లు రాని వారందరికీ కొత్తగా పింఛన్లు ఇస్తానని, ఇస్తున్న పెన్షన్లను పెంచి ఇస్తామని, ఇల్లులేని వారందరికీ డబుల్ బెడ్ రూములు ఇస్తామని, సొంత స్థలాలు ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి డబ్బులు ఇస్తామని, రైతందానికి వ్యవసాయ పెట్టుబడి ఖర్చులకు ఎకరాకు 15వేలు ఇస్తామని, ధరణి సమస్యలను పరిష్కరిస్తామని, వ్యవసాయ కూలీలకు మృతిని ఇస్తామని, విద్యార్థులకు స్కాలర్షిప్లు, ఫీజు రియంబర్మెంట్స్, ఆస్పత్రులలో వైద్య బకాయిలు తదితర హామీల న్నింటినీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) ఎడ పల్లి మండల కమిటీ సభ్యులు శ్రీపతి మల్లేష్, కాషారవి, జిసంతోష్, హనుమంతు, ఈశ్వర్, దీపక్, సూరి,తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్‌ను పట్టుకున్న పోలీసులు



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామశివారులోని అలిసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇసక టిప్పర్ ను గురువారం తెల్లవారు జామున ఎడపల్లి ఎస్ఐ.వంశీ కృష్ణ రెడ్డి తమ సిబ్బందితో వెంబడించి పట్టుకున్నారు.ఎస్ఐ.వంశీకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం... బోధన్ మండలం కొప్పర్గ గ్రామం మంజీర నది నుండి అక్రమంగా ఇసుకను టిప్పర్లలో ఎడపల్లి మండలం మీదుగా నిజామాబాద్ కు తరలిస్తున్నారని అయన తెలిపారు.అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఐ వంశీకృష్ణ రెడ్డి తమ సిబ్బందితో వెంబడించగా జాన్కంపేట్ శివారులోని ఇసుక టిప్పర్ ను పట్టుకున్నారు.ఇసుకకు సంబందించిన "వే" బిల్లులు అనుమతి పత్రాలు లేకపోవడంతో ఇసుక టిప్పర్ ను ఎడపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించి సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## జాన్కంపేట్ లో గుర్తుతెలియని శవం లభ్యం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని జాన్కంపెట్ గ్రామంలో ఓ గుర్తుతెలియని వ్యక్తి శవం లభ్యమైంది.ఎడపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామంలో ఓ వ్యక్తి శవం పడి ఉండడాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో అక్కడికి చేరుకున్న పోలీసులు శవాన్ని పరిశీలించి గుర్తుతెలియని వ్యక్తిగా కేసు నమోదు చేసి శవాన్ని బోధన్ ప్రభుత్వ ఆసు పత్రిలోని మార్చురీకి తరలించారు.మృతుడు 70 సంవత్సరాల వయస్సు ఉంటుందని సదరు వ్యక్తిని గుర్తిస్తే ఎడపల్లి పోలీసులకు తెలపాలన్నారు.

## పెళ్లిలో మటన్ కోసం కొట్టుకున్న బంధువులు




టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

మంగళ వాయిద్యాలతో జరుగుతున్న పెళ్లి విందులో జరిగిన ఘర్షణలో పలువురికి గాయాలైన ఘటన నవీపేట్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది.మండల కేంద్రానికి చెందిన వధువుకు నందిపేట్ మండలం భాద్గుణకు చెందిన వరుడికి మండల కేంద్రలోని ఓ ఫంక్షన్ హాల్లో వివాహం జరుగుతున్న సమయంలో భోజనాల వద్ద ఏర్పడిన ఘర్షణలో ఇరువర్గాల వారు కర్రలు,రాళ్లతో దాడి చేసుకొన్నారు.దీంతో భయపడిన సామాన్య జనం 100కి డయల్ ఫోన్ చేయడంతో పోలీసులు ఘటనస్థలానికి చేరుకొని ఇరువర్గాల వారిని అదుపు చేసి గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. కానిస్టేబుల్ రాజేష్ ఫిర్యాదు మేరకు దాడి చేసుకున్న ఇరు వర్గాల పై కేసు నమోదు చేసినట్లు నవీపేట్ ఎస్సై వినయ్ తెలిపారు.

## క్రికెట్ విజేతలకు ట్రోఫీ బహుకరణ




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

అంతర్జాతీయ క్రీడా దినోత్సవం అని పురస్కరించుకొని స్థానిక గిరిరాజు డిగ్రీ కళాశాలలో నిర్వహించిన క్రికెట్ టోర్నీ లో గెలుపొందిన విజేతలకు ట్రోఫీలను బహూకరించారు. కాలేజీ ఫిజికల్ డైరెక్టర్ బాలమణి పర్యవేక్షణలో నిర్వహించిన టెన్నిస్ పాల్ క్రికెట్ టోర్నీలో పాల్గొన్న నాలుగు జట్లలో నుంచి లైఫ్ సైన్స్ మిక్స్ గ్రూప్ విజేతగా నిలిచి చాంపియన్షిప్ ట్రోఫీని అందుకుంది. అదేవిధంగా కామర్స్ గ్రూప్ జట్టు రన్నర్ అప్ గా నిలిచింది. క్రీడా దినోత్సవం వేడుకల్లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలను బహుకరించారు. ఈ సందర్భంగా ఆగస్టు 29న జరుపుకునే హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్చంద్ జన్మదిన పురస్కరించుకొని కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వచ్చారు. అదేవిధంగా క్రీడా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రంగరత్నం, కాలేజీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బోధన్ లో కమ్యూనిటీ మీడియేషన్ కేంద్రం ప్రారంభం



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరాస్తాలో గల మున్సిపల్ కాంప్లెక్స్ భవనంలో కమ్యూనిటీ మీడియేషన్ కేంద్రం ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీస్ అథారిటీ హైదరాబాద్, జిల్లా న్యాయ సేవా సమితి ఆదేశాల మేరకు మండల న్యాయసేవా సమితి ఆధ్వర్యంలో గురువారం జిల్లా జడ్జి సునీతా కుంచాల చేతుల మీదుగా కమ్యూనిటీ మీడియేషన్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, ఆర్డీఓ అంబదాస్ రాజేశ్వర్, బార్ అసోసి యేషన్ అ ధ్యక్షులు పోశెట్టి,ఏసీపీ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ, పద్మాసింగ్ పాల్గొన్నారు

# రైతులందరి రుణాలను వెంటనే మాఫీ చేయాలి




**సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు డిమాండ్**

**ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా, వినతి అందజేత**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రైతులందరికీ వెంటనే రుణమాఫీ చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా స్థానిక ఆర్డిఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ఆర్డీవో కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం ఆగస్టు 15 వరకు రాష్ట్రంలో ఉన్న రైతులందరి ఆలను రెండు లక్షలు లోపు మాఫీ చేస్తామని ప్రకటించి 31 వేల కోట్ల రూపాయలకు గాను 18 వేల కోట్ల రూపాయలు మాత్రమే నిధులను విడుదల చేయటంతో అనేకమంది రైతులు రుణమాఫీ కాక, కుల చుట్టూ అధికారుల చుట్టూ తిరుగుతూ తీవ్రమైన మానసిక వేదనతో ఆందోళన చెందుతున్నారని తెలిపారు. చిన్న చిన్న కారణాలు చూపుతూ ప్రభుత్వ నిబంధనలను సడలించకపోవడంతో రుణమాఫీ వర్తించటం లేదని, తిరిగి దరఖాస్తులు తీసుకొని ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పటం జరుగుతుందన్నారు. రైతులు మనోవేదనను అనుభవిస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం రుణాలు తీసుకున్నా రైతులందరికీ రెండు లక్షల రూపాయల్లో రుణాలను మాఫీ చేయడానికి కావలసిన నిధులను విడుదల చేసి నిబంధనలను సడలించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులు అందరికీ పంట పండించే వారికి ఎకరానికి 15000 రూపాయలు రైతు భరోసాను ఇస్తామని హామీ ఇచ్చి రెండు పంటలు గడిచినప్పటికీ రైతు భరోసా ఇవ్వలేదని, వెంటనే రైతులందరికీ ఎకరానికి 15 వేల రూపాయలు రైతు భరోసాను ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ సమక్షంలో రైతుల పంటలకు అదనంగా క్వింటాల్ కు 500 రూపాయలు చెల్లిస్తామని హామీ ఇచ్చి గత రెండు సీజన్లలో అమలు జరపలేదని, ఇప్పుడు కేవలం సన్నా వరి ధాన్యానికి మాత్రమే చెల్లిస్తామని తెలియజేస్తున్నారని దీని మూలంగా రైతులు నష్టపోతారని అన్నారు. అందువల్ల ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేయటంతో పాటు రైతు భరోసాను, పంటలకు బోనస్ ధరను అమలు జరపాలని ఆయన అన్నారు. లేని పక్షంలో ఈ ప్రభుత్వానికి రైతాంగం తమ పోరాటాలద్వారా పట్టని చెప్పే పరిస్థితి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుజాత, నగర నాయకులు కటారి రాములు, నల్వాల నరసయ్య, కృష్ణ, సతీష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# గెలుపు ఓటములను స్ఫూర్తిగా తీసుకొని ప్రాతినిధ్యాలకే ప్రాధాన్యత ఇవ్వాలి



**టీఎన్జీవోస్ అధ్యక్షుడు, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ అలుక కిషన్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

విధి నిర్వహణలో ఒత్తిడిలో నుంచి ఉపశమనం పొందడంలో భాగంగా క్రీడా పోటీలలో గెలుపు ఓటములను స్ఫూర్తిగా తీసుకొని పోటీలలో పాల్గొనేందుకు ప్రాతినిధ్యం వహించేందుకే ప్రాధాన్యత ఇవ్వాలని టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు, ఎంప్లాయిస్ జేఏసి చైర్మన్ అలుక కిషన్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా యువజన క్రీడల శాఖ ఆద్వర్యంలో మినీ స్టేడియం లో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అలుక కిషన్ మాట్లాడుతూ.. ఉద్యోగులు విధినిర్వహణలో నిత్యం బిజీగా ఉంటారని వారి మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంత దోహదపడతాయి అన్నారు. క్రీడల వల్ల శారీరకంగా మానసికంగా మరింత ఉత్సాహంతో విధులు నిర్వర్తిస్తారని అన్నారు. ఈ పోటీలలో ప్రాతినిధ్యం వహించిన ప్రతి ఒక్కరిని అభినందిస్తూ గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ ముగింపు కార్యక్రమంలో బాక్సింగ్ కోచ్ మహమ్మద్ సంసముద్దిన్, హ్యాండ్ బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి యాసీన్ తరాడియా, టీఎన్జీవో కార్యదర్శి శేఖర్, చిట్టి నారాయణరెడ్డి, పార్థసారథి, అమృత్ కుమార్, పోల శ్రీనివాస్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో దాడులు.. తలలు పగలేలే కొట్టుకున్న వైనం...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

కుటుంబ కలహాలతో పరస్పరం ఇరు కుటుంబాలు తీవ్రంగా దాడులు చేసుకున్న ఘటన బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండల కేంద్రంలో బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది .రెండు కుటుంబాల మధ్య మాట పెరిగి ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడంతో తలలు పగిలాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మంగలి రాము, బాబూలాల్, కుటుంబ సభ్యులు రాత్రి రెండు గంటల సమయంలో గొడవకు దిగారు. ఒకరిపై ఒకరు దూషించుకోవడంతో గొడవ తీవ్రమైంది. ఈ క్రమంలో రాడ్లు, ఇటుకలతో కొట్టుకోవడంతో పలువురి తలలు పగిలాయి. స్థానికులు గొడవ సర్దుమనిగేలా ప్రయత్నించిన ఫలితం లేకపోవడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో గొడవ సద్దుమణిగింది. తీవ్ర రక్తస్రావం కావడంతో క్షతగాత్రులను చికిత్స నిమిత్తం నిజాంబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆస్తి తగాదాలే గొడవకు కారణమై ఉండొచ్చని స్థానికులు పేర్కొంటున్నారు.

## బీర్కూరు మండల కేంద్రంలో ఘనంగా అఖండ హరినామ సప్త హ దిండి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండల కేంద్రంలో ని కోదండ రామాలయం ఆవరణలో పీరాజి మహరాజ్ ఆధ్వర్యంలో అఖండరి నామ సప్తహ నిర్వహించారు. గురువారం ముగింపు సందర్భంగా దిండి మహోత్సవం నిర్వహించారు. పెద్ద ఎత్తున పాండురంగ భక్తులు, వార్కార్లు ఈ దిండి యాత్రలో పాల్గొని కీర్తనలు, భజనలు, చేశారు. ఏడు రోజులపాటు అంగరంగ వైభవంగా కోదండ రామాలయంలో హరినామ సప్త ఘనంగా సాగింది. చివరి రోజున రామాలయం నుంచి మొదలైన దిండి శోభాయాత్ర కామప్ప చౌరస్తా, గాంధీచౌక్ మీదుగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో పాండురంగ భక్తులు, వార్కార్లు, తదితరులు, పాల్గొన్నారు.

## ఓటేసినోడు కూలి పనులు చేసుకుంటే ఓట్ల తో గెలిచానోడు తెల చొక్కాలతో లక్షలో సంపాదిస్తున్నారు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

ఎన్నికల్లో నోటుకు ఓటేస్తే ఒక నోటుకు బదులు ని పనులు కోసం పది నోట్లు నువ్వే ఖర్చుపెట్టక తప్పదు డబ్బులు పెట్టి గెలిచేవాడు పెట్టిన డబ్బులు ఎలా రావాలో ఆలోచిస్తాడు తప్ప ప్రజా సేవ గురించి ఆలోచించడం సాధ్యం కాదు.నిర్ణయాలు అభివృద్ధి నిజాయితీ చేసే నాయకుని వైపు ఉంటే గెలిచినోడు కాలు నొక్కి మొక్కి అయిన మన మనా పనులు చేస్తాడు ఆలోచన చేయండి ఆవేశం లో ఒకరి మైకం లో మాయ మాటలో పడి నిజాయితీ గొంతు నొక్కే ప్రయత్నలు చేయకండి ప్రజలారా ఎన్నికల సమయంలో మీరే సే ఓటు న్యాయాని గెలిపించేలా ఉండాలి.ఇష్టం ఉన్న నాయకుడు మన కులానికి చెందిన నాయకుడు మంచి మాటలు చెప్పే నాయకుడు కావాల్నా లేక ప్రజా సేవ చేస్తూ అవినీతిని అనగాదొక్కే నాయకుడు కావాలా ఆలోచన చేయండి.

TIMES OF VARTHA (30-08-24)MDA_times of varha main (13-2).qxd 8/30/2024 5:39 AM Page 4







టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శుక్రవారం,
30-08-2024




## స్టోన్ క్రషర్లను తొలగించాలి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ మండలం సోమేశ్వర గ్రామానికి ఆనుకొని ఉన్న బాలాజీ హాట్ మిక్స్ స్టోన్ క్రషర్, లక్ష్మీ స్టోన్ క్రషర్లను తొలగించాలని గ్రామస్తులు ముఖ్యమంత్రి, కలెక్టర్కు పోస్టు ద్వారా ఫిర్యాదు చేశారు. నివాసాలకు అనుకొని 30 ఏళ్లుగా క్రషర్లు నడుస్తున్నాయని, వీటి బ్లాస్టింగ్లతో ఇల్లు బీటలు వారు తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేలుళ్ల శబ్దాలు, దుమ్ము కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, అనారోగ్యాల బారిన పడుతున్నామని తెలిపారు. గతంలో అధికారులు, నాయకులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆరోపించారు. రాత్రిపూట బ్లాస్టింగ్ చేస్తుండడంతో నిద్ర ఉండటం లేదన్నారు. ప్రశ్నిస్తే దాడులకు పాల్పడుతున్నారని, తమకు న్యాయం చేయాలని కోరారు.


## నిజం సాగర్ నీటి విడుదల



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ డివిజన్ పరిధిలోని నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి రెండో విడత నీటి విడుదలను గురువారం ఉదయం ప్రారంభించారు. ప్రాజెక్టు ఆయకట్టు కింద ఒక్క లక్ష 15 వేల ఎకరాల్లో పంటలు సాగు చేస్తుండగా జూన్లో మొదటి విడతగా 1.20 టీఎంసీల నీటిని వదిలారు. ప్రధాన కాలువ ద్వారా 1000 క్యూసెక్కుల నీటి విడుదలను ప్రారంభించినట్లు ఏఈ శివప్రసాద్ తెలిపారు. రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలని కోరారు .ప్రస్తుతం ప్రాజెక్టులో 1405.00 అడుగుల 17.80 టీఎంసీలు గాను 1391.80 అడుగుల 4.80 టీఎంసీలు నీరు నిల్వ ఉంది.


## పోతంగల్ లో వైద్య శిబిరం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం పోతంగల్ మండలంలోని ఆయుర్వేద వైద్యశాలలో గురువారం వృద్ధులకు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుష్ విభాగం జిల్లా ఇన్చార్జ్ నారాయణరావు మాట్లాడుతూ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చర్మవ్యాధులు, కీళ్ల నొప్పులు, అర్షమొలలు, మలబద్ధకం, రక్తపోటు, మధు మోహ అం ,తదితర వ్యాధులకు చికిత్స చేసి, ఉచితంగా మందులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యురాలు ఆకుల రాధిక, కళ్యాణ్ ,వైద్యులు వెంకటేష్, కరణ్, శ్రావ్య, ఫార్మసిస్టులు పురుషోత్తం, సాపియా, సుజాత, సావిత్రి, తదితరులు, పాల్గొన్నారు.

## గణేష్ మండపాలకు అనుమతి తప్పనిసరి





### డీజే బాక్స్ లకు అనుమతి లేదు

### నిజాంపేట ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త-మెదక్ జిల్లా ప్రతినిధి నిజాంపేట్

మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయం వద్ద వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మండల ఎస్సై శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు జరుపుకునే వారు వినాయక మండపాలకు తప్పనిసరిగా స్థానిక పోలీస్ స్టేషన్ లో అనుమతి తీసుకోవాలని తెలిపారు. గణేష్ మండపాల దగ్గర ఉండేవారు విద్యుత్ వైర్ల విషయంలో నాణ్యమైన విద్యుత్ వైర్లను వాడాలని ఎవ్వరికి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా కావలసిన తగు జాగ్రత్తలు తీసుకోవాలని గణేష్ మండపాల దగ్గర నిమజ్జనం అయ్యేటంతవరకు ప్రతిరోజు ఇద్దరూ మండపాల దగ్గర కాపలాగా ఉండాలని గణేష్ మండప నిర్వాహకులు ఎటువంటి సంఘటనలు జరగకుండా బాధ్యత వహించాలని నిమజ్జనం రోజున డీజే బాక్స్ లకు అనుమతి లేదని ఈ వినాయక చవితి ఉత్సవాలను ప్రజలందరూ శాంతియుత వాతావరణం లో ప్రశాంతంగా జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది యువజన విభాగం నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# బీసీ రిజర్వేషన్ను 23% నుండి 42% శాతానికి పెంచాలి

### ఉప వర్గీకరణ చేస్తానన్న హామీని వెంటనే అమలుచేయాలి

### బిజెపి ఓబీసీ అధ్యక్షులు గడ్డం కాశీనాథ్

టైమ్స్ ఆఫ్ వార్త-మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్



బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది..ఈ సమావేశంలో రాజకీయ తీర్మానాలని ప్రవేశపెట్టడం వాటిని జిల్లాల వారీగా పత్రిక ప్రకటన చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నేడు బిజెపి మెదక్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్ తెలియజేస్తూ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ స్థానిక సంస్థలలో ఎన్నికలలో బీసీ రిజర్వేషన్ను 23% నుండి 42 శాతానికి పెంచి ఉప వర్గీకరణ చేస్తానన్న హామీని వెంటనే అమలు చేయాలని ...ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 73 ,74 వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 33% ..34% చట్టపరమైన రిజర్వేషన్లు లభించాయి అని తెలంగాణ ఏర్పడినాక కేసీఆర్ ప్రభుత్వం బీసీ వ్యతిరేక విధానాలతో బీసీ కులాలకు చెందిన డాటా ఉన్నప్పటికీ సకాలంలో ఉద్దేశపూర్వకంగా అందించకపోవడం టిఆర్ఎస్ బీసీల పట్ల అన్యాయం చేసిందని తెలుపుతూ బీసీలకు విద్యా ఉద్యోగ రంగాలలో మాదిరిగా ఉప వర్గీకరణ చేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికలకు చెందిన బీసీ కోటాను మధ్యమార్గంగా అంటూ 23% కోర్టు తీర్పులకు లోబడి కేటాయిస్తూ మిగిలిన 19 శాతంను పార్టీ పరంగా ఇచ్చి మొత్తం 42 శాతం ఇస్తున్నట్లు సమర్ధించుకోవడం హేయమైన చర్యగా గడ్డం కాశీనాథ్ పేర్కొన్నారు రేవంత్ రెడ్డి కూడా కేసీఆర్ బాటలో పయనిస్తూ బీసీ వ్యతిరేక విధానాలను అవలంబించడం ఖాన్ గ్రేస్ పార్టీ పరంగా 19 శాతం సీట్లు అంటే 9%లేని ముస్లింల బీసీలకు 19 శాతం కట్టబెట్టే కుట్ర ప్రయత్నం తప్ప మరొకటి కాదని అభిప్రాయపడ్డారు హిందూ బీసీల పట్ల టిఆర్ఎస్ కు ఉన్నట్టే రేవంత్ రెడ్డి కూడా కాంగ్రెస్ విధానాలను బీసీ ల పట్ల ద్వేషం ఉంది అని చెప్పడానికి ఇది నిదర్శనం..అని.... కామారెడ్డి బిసి డిక్లరేషన్ అమలు చేయకుంటే కెసిఆర్ కు రేవంత్ కు అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి ప్రజలు ఇచ్చిన తీర్పులాగే రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా రుజువు కాబోతుందని కాశీ నాథ్ తెలియజేశారు... ఇప్పటికైనా రాష్ట్ర బీసీ రిజర్వేషన్లను పెంచి ఉపవర్గీకరణతో కూడిన ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని ఆ తర్వాతనే స్థానిక సంస్థలకు ఎన్నికల షెడ్యూలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది... భారతీయ జనతా పార్టీ రాజకీయ రెండవ తీర్మానం ప్రకారం కుల గణన జరిపి బీసీ కమిషన్ డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేసి నివేదిక ఆధారంగా బీసీ రిజర్వేషన్లను పెంచాలని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో భాగంగా రాష్ట్రంలో కులగనన జరిపిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వ హామీ అసెంబ్లీలో తీర్మానాలు లతో కాలయాపన చేయడం సిగ్గుచేటని కుల గణన పైన కాంగ్రెస్ పార్టీ గత చరిత్ర చూస్తే నెహ్రూ నుండి మన్మోహన్ సింగ్ వరకు మరియు వివిధ రాష్ట్రాల కాంగ్రెస్ ముఖ్యమంత్రిలు సైతం నివేదికలు బహిరంగపరిచిన దాఖలాలు లేవు... ఈ చరిత్రను రాహుల్ గాంధీ తెలుసుకోవాలని తన ముత్తాత.. నాయనమ్మ ...నాన్న ..అమ్మ... పాలనలో ఎందుకు కుల గణన జరుపలేదో చెప్పాలని అందుకు వారి పక్షాన దేశ ప్రజలకు ముందుగా బహిరంగ క్షమాపణలు తెలపాలని.. అప్పుడే..రాహుల్ గాంధీకి కుల గణన పైన మాట్లాడే నైతిక హక్కు ఏర్పడుతుందని తెలిపారు.... తెలంగాణలో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ తో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను బేకాతరు చేస్తూ మంత్రులుగా ఎమ్మెల్సీలుగా నామినేటెడ్ చైర్మన్ లను మరియు ప్రభుత్వ సలహాదారులుగా తన సామాజిక వర్గానికి సింహభాగం కట్టిపెట్టి బీసీ నాయకులకు మొండి చేయి చూపిస్తున్న రేవంత్ రెడ్డిని బీసీలు క్షమించరని తెలిపారు.. ఈ విషయాలు కాంగ్రెస్ ఢిల్లీ పెద్దలకు తెలియదా? కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే కుల గణన జరిపి డెడికేటెడ్ బీసీ కమిషన్ ఏర్పాటు చేసి ఉంటే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్ 42% శాతం పెంచుకునే హక్కు ఉండేది కాంగ్రెస్ అధిష్టానం రేవంత్ రెడ్డి ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేస్తు... గత ముఖ్యమంత్రి కెసిఆర్ లాగానే రేవంత్ కూడా బిసి నాయకులంటే చిన్న చూపే చూపిస్తూ బీసీ వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజలను మభ్యపెడుతున్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని బిసి డిక్లరేషన్ లో చెప్పిన విధంగా బీసీ కమిషన్ ఏర్పాటు చేసి కులగనన జరిపించి బిసి రిజర్వేషన్లను పెంచాలని భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా తరపున డిమాండ్ చేస్తున్నాం.

## మాతృభాష ఏదైనా అది తల్లి తో సమానం

### తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం మెదక్

టైమ్స్ ఆఫ్ వార్త-మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

మనం తల్లిని ఎంత గౌరవిస్తామో, మన మాతృభాష ని కూడా అంతే గౌరవించాలి. ఎవరి భాష వారికి అది గొప్పది. ఆధునిక పోకడలకు పోయి.. మనం తెలుగు భాష తక్కువ అని అనుకోకూడదు. తెలుగు భాష కి చాలా ఘనమైన చరిత్ర ఉంది. తెలుగు భాష సంస్కృతం నుండి ఆవిర్భవించింది. అందులో ఎందరో కవులు, రచయితలు గ్రంధ కర్తలు చాలా చాలా రచనలు చేశారు. పర భాష లను గౌరవించడమే తెలుగు భాష, తెలుగు వారి గొప్పతనం. ప్రపంచపు తెలుగు మహాసభలు అమెరికాలోనూ , పశ్చిమ ఆసియా లోనూ, ఆంధ్ర, తెలంగాణ లోనూ జరుగుతాయి. తెలుగువారి మంచి మనసు, వేరే భాషలవారిని ఆదరించే గుణం లోనే తెలుస్తుంది తెలుగు తీపి, తెలుగు వారి గొప్పతనం. తెలుగు భాష గొప్పతనం తెలియాలంటే తెలుగులో సంభాషించాలి. గొప్పవాళ్లు రాసిన రచనలు పద్యాలు, గద్యాలు, గేయాలు, కథలు, కవితలు, పల్లెగీతాలు, కూనిరాగాలు, ఇంకా హాస్య రచనలు, విప్లవ రచనలు , విప్లవగీతాలు చదవాలి. అన్నిటిలోనూ వారు చేసే భావ ప్రకటన, కొత్త కొత్త పదాలు, ప్రాసలు, సంగీతాలంకారాలు, జ్ఞానం, చరిత్ర తెలుస్తాయి. మన పట్టణాలు, పల్లెలు, అక్కడుండే ప్రజలు, విహారయోగ్యమైన ప్రదేశాలు, యాత్రికుల అనుభవాలు, కట్టడాలు, సెలయేర్లు, అడవులు, వన్య ప్రదేశాలు, గుడులు గోపురాలు, ఇంకా నదులు, పుణ్య క్షేత్రాలు ఇంకా ఎన్నెన్నో ఉన్నాయి మన ప్రదేశాలలో... కానీ మనం అన్నీ చూడలేము. వాటిని గూర్చి మనం తెలుసుకొని ఇంకొకరికి ఆవిషయాలు చెప్పాలి. మన భాష గొప్పతనం ముందు మనం అర్థం చేసుకొని తరువాత అది తెలియని వారికి చెప్పాలి. మన భాషలో ఎన్నో గొప్ప భక్తి గీతాలు, మహాభారతం, రామాయణం, భాగవతం ఇలా ఎన్నెన్నో ఉన్నాయి. మనం ఈ కాలంలో ఇవేవీ చదవకుండా పాశ్చాత్య సంస్కృతి పైనే ఎక్కువ మక్కువ చూపడం న్యాయం కాదు.. పద్ధతి కాదు. అది మాతృ ద్రోహం చేయడమే. అన్య భాషలు నేర్చి ఆంధ్రంబు రాదనుచు సకిలించు ఆంధ్రుడా చావవెందకురా అంటూ ప్రజాకవి కాళోజీ నారాయణరావు తన ఆవేదన వ్యక్తం చేసాడు. దేశం లో ఎన్నో భాషలు ఉన్నాయి. ఎవరిభాష వారు నేర్చుకొని అందులో ఉన్న తీపిని ఆస్వాదించ గలిగితే, వారు తప్పకుండ మాతృభాషలకు అభిమానులౌతారు. ఈ కాలం లో పిల్లలు మాతృ భాషను కించపరచరాదు. ఇంగ్లీషు, హింది మరి ఇతర భాషలు నేర్చుకోవాలి. కానీ తెలుగు భాషని గౌరవించాలి. తెలుగు భాష దక్షిణ భారత దేశం లో ఆంధ్రప్రదేశ్ , తెలంగాణలో ని ప్రజల లోకవాక్కు. ఇది చాలా తీయనిది. తెలుగునిహాఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్"హాని పాశ్చ్యతులు కొనియాడారు. తెలుగు వ్యాకరణం చాలా సులభం. సంస్కృతంలో ఉన్న వైభవం తెలుగు లో కూడా ఉంది. తెలుగుని 12 కోట్ల తెలుగువాళ్లు మరి ప్రపంచంలో నలుమూలలా వ్యాపించిఉన్న లక్షల మంది తెలుగు వాళ్ళు మాట్లాడతారు. భారత దేశంలో ప్రాచీన హోదా పొందిన భాషల్లో తెలుగు ఒకటి.హాదేశభాషలందు తెలుగు లెస్స'హాని అలనాటి చక్రవర్తి శ్రీకృష్ణ దేవరాయలు అన్నారు. ఆయన కాలం లో తెలుగు బాగా అభివృద్ధి చెందినది. నన్నయ, తిక్కన, ఎఱ్ఱన (ఎఱ్ఱాప్రగడ), తెనాలి రామకృష్ణ కవి, ముక్కునంది తిమ్మన, తిరుపతి వెంకట కవులు, వేమన, బమ్మెర పోతన లాంటి మహా మహులు తెలుగులో రచనలు చేసి జాతి గౌరవాన్ని, భాషస్థాయిని ఆకాశానికి ఎక్కించారు. త్యాగరాజు కృతులు, అన్నమయ్య కీర్తనలు కోట్లాది మంది నోళ్లలో ఎపుడూ నానుతూనే ఉంటాయి. క్రీ.పూ 300 వ సంవత్సరం లోనే భట్టిప్రోలు కవి తన రచనలు చేశాడు. చాళుక్యుల కాలం లో , ఇక్ష్వాకుల కాలం లో తెలుగు ఎంతో అభివృద్ధి చెందింది. జక్కన, గొన బుద్ధారెడ్డి (రామాయణం), గౌరన కవులు భక్తి రచనలు చేశారు. శ్రీనాధుని కావ్యాలు సుందరమైనవి మరియు అత్యంత ఆహ్లాదమైనవి. చిన్నయ సూరి తెలుగు వ్యాకరణాన్ని రాశాడు. ఆధునిక కవులలో రచయితలలో, విశ్వనాథ సత్యనారాయణ, గురజాడ అప్పారావు, నండూరి సుబ్బారావు, దేవులపల్లి కృష్ణ శాస్త్రి, మహాకవి శ్రీశ్రీ , ధాశరథి క్రృష్ణమాచార్య, సురవరం ప్రతాపరెడ్డి సి. నారాయణ రెడ్డి, వరవరరావు ఇంకా ఎంతోమంది గొప్పవాళ్లున్నారు. సామాజిక సమస్యల పైన ప్రజలకు అవగాహన కలిపిస్తూ ఎన్నో కవితలు, వ్యాసాలు, గేయాలు రాశారు. ఇంత గొప్పభాష తెలుగు భాషాదినోత్సవం ఆగస్టు 29న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జరుపుతుంది. ఈ సందర్భంగా తెలుగు వారందరికీ తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు.

## ఘనంగా ధ్యాన్ చంద్ జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త-మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్




మెదక్ జిల్ల ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ద్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసారు. ఈ సందర్భంగా తపస్ మెదక్ జిల్లా అధ్యక్షులు జిడ్డి ఎల్లం మాట్లాడుతూ ధ్యాన్ చంద్ 1905, ఆగస్టు 29 అలహాబాద్, ఉత్తర ప్రదేశ్ లో జన్మించాడని, హాకీ క్రీడలో ప్రపంచ అత్యుత్తమ క్రీడాకారుల్లో ఒకడు అని,గోల్స్ చేయడంలో మంచి ప్రతిభ కనబరిచేవాడు అని, భారతదేశానికి హాకీలో స్వర్ణయుగంగా పరిగణించదగిన 1928, 1932, 1936 ఒలంపిక్ క్రీడల్లో వరుసగా బంగారు పతకాలు సాధించి పెట్టాడు అని వారు అన్నాడు. ఈ కార్యక్రమంలో తపస్ నాయకులు చల్లా లక్ష్మణ్, నర్సింలు, సత్యనారాయణ, నరేందర్, కృష్ణ మూర్తి, వ్యాయామ ఉపాధ్యాయులు మాధవరెడ్డి, దేవేందర్ రెడ్డి, మధు, ఏవి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు మెర్జింగ్ ప్రక్రియను నూరు శాతం పూర్తిచేస్తాం



### ఒకే పోలింగ్ కేంద్రం, ఒకే వార్డులో కుటుంబ సభ్యుల ఓట్లు

### అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు

టైమ్స్ అఫ్ వార్త-మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

కుటుంబ సభ్యులందరి ఓట్లు ఒ కే పోలింగ్ కేంద్రం, ఒకే వార్డు లో ఉండే విధంగా చేపట్టిన (ఓటరు మెర్జింగ్) ప్రక్రియను నూరు శాతం పూర్తి చేస్తామని అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు తెలిపారు. గురువా రం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పార్థసారథి గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహణలో భాగంగా ఓటరు మెర్జింగ్, ఓటరు జాభితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు, ఓటరు జాబితా తయారులో అబ్యంతరాలు, పిర్యాదులు తదితర అంశాలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో 20 మండలాల పరిధిలో 493 గ్రామ పంచాయతిల పరిధిలో 4232 వార్డులున్నట్లు తెలిపారు. వచ్చే నెల 6వ తేదీన ముసాయిదా ఓటరు జాబితా ప్రకటించాల్సి ఉన్నదని, అందువల్ల గ్రామ పంచాయతీ వార్డులు వారిగా కుటుంబ సభ్యుల ఓట్లన్నీ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండే విధంగా ఓటరు జాభితా మెర్జింగ్ జరుగుతున్నట్లు తెలిపారు. టి.ఈ. పోల్ సాఫ్ట్ వేర్ నందు ఓటరు జాభితా మెర్జింగ్ జరుగుతున్నదని, జిల్లాలో ఇప్పటి వరకు 50 శాతం వరకు ఓటరు జాభితా మెర్జింగ్ పూర్తి చేశామని, మిగిలిన 50 శాతం రానున్న రెండు రోజుల్లోపూర్తి చేస్తామని అన్నారు. సెప్టెంబర్ 6న వార్డుల వారీగా ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించనున్నామని, ఈ జాబితాపై సెప్టెంబర్ 7 నుంచి 13వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు తెలిపారు. 9వ తేదీన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో జిల్లాలో సమావేశం నిర్వహించి సూచనలు, సలహాలు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. సెప్టెంబర్ 21 వ తేదీన వార్డుల వారీగా తుది ఓటరు జాబితా ప్రకటిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్

## ఆధ్వర్యంలో సూర్య విక్రమాదిత్య జన్మదినోత్సవ వేడుక

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని



చింతకాని మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్నా ఆవరణంలో మల్లు సూర్య విక్రమాదిత్య జన్మదినోత్సవం సందర్భంగా చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అమ్మ ఫౌండేషన్ ద్వారా తల సేమియా వ్యాధిగ్రస్తులకు రక్తదాన శిబిరం నిర్వహించి రక్తదానం చేపట్టారు.అనంతరం మహిళా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్,ఎస్సై నాగుల మీరా,చింతకాని మండల ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, డిప్యూటీ తాసిల్దార్ వీరభద్ర నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండెల నాగార్జున, కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, పాతర్లపాడు మాజీ ఎంపీటీసీ బొర్రా ప్రసాద్, పందిళ్ళపల్లి ఎంపీటీసీ ఓర్సు వీరభద్రం,మహిళా మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి, బీసీ సెల్ అధ్యక్షులు సట్టు వెంకటేశ్వర్లు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్ కే పాషా ఎస్సీ సెల్ అధ్యక్షులు వనం చెన్నప్ప, ఆర్కే (కంచుమర్తి రామకృష్ణ) చింతకాని గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్ కే అబ్దుల్ మజీద్, ఆలస్యం బసవయ్య, గొర్రె మచ్చు ఈశ్వరమ్మ,మధిర సోషల్ మీడియా కోఆర్డినేటర్ అనిల్ కుమార్ వెర్పుల, వివిధ అనుబంధ సంఘ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఆశ వర్కర్స్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
30-08-2024


# ధాన్యం కొనుగోలు కోసం ముందస్తు ప్రణాళిక

**జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**

టైమ్స్ ఆఫ్ వార్త-మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్



జిల్లాలో వానాకాలం 2024-25 ధాన్యం కొనుగోలు కోసం ముందస్తు ప్రణాళిక కోసం ధాన్యం కొనుగోలు కమిటీ తో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం మెదక్ ఐ డి ఓ సి కార్యాలయంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ చాంబర్లో జిల్లాలో వానాకాలం 2024- 25 దాన్యం కొనుగోలు కోసం ముందస్తు ప్రణాళికలు ధాన్యం కొనుగోలు కమిటీతో అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటిష్ట ప్రణాళిక నడుమ జిల్లాలో వానాకాలం 2024-25 కొనుగోలు ప్రక్రియను జరిపేందుకు కొనుగోలు కమిటీతో సమావేశం ఏర్పాటు చేశామని చెప్పారు జిల్లాలో 1,01,966 హెక్టార్లలో వరి ధాన్యం సాగు అయ్యిందని ఈ వానాకాలం సీజన్లో 6,11,795 టన్నుల వరి ధాన్యం వచ్చే అవకాశం ఉందని, అన్నారు. ఇందులో 2,67,203 టన్నుల సన్న ధాన్యం మరియు 3,44,592 టన్నుల దొడ్డు ధాన్యం వచ్చే అవకాశం ఉందని జిల్లా వ్యవసాయ అధికారి ద్వారా అంచనా వేశామని చెప్పారు ఇందులో రైతుల సొంత అవసరాలు, విత్తనాల కోసం మరియు ఇతర ట్రేడర్ల కొనుగోలు పోను దాదాపు 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉంటుందని, దీనికి తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. వచ్చే సీజన్ కి ఒక కోటి గోనె సంచులు అవసరం అవుతాయని ఇప్పటికీ 50 లక్షల గోనె సంచులు అందుభాటులో ఉన్నాయని జిల్లా మేనేజర్ సివిల్ సప్లయిస్ కమిటీ దృష్టికి తీసుకువచ్చినట్లు వివరించారు మరియు మిగితా గోనె సంచుల కోసం ఇండెంట్ పెడతామని తెలిపారు. జిల్లాలో 400 వరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అందుకు అవసరం అగు కొనుగోలు కేంద్రాల సామాగ్రిని సమకూర్చాలని జిల్లా మార్కెటింగ్ అధికారి ఆదేశించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులు కృషి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్ష సమావేశం లో జిల్లా గ్రామీణా భివృద్ధి అధికారి శ్రీనివాస రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్, జిల్లా సహకార అధికారి కరుణా, జిల్లా పౌర సరఫరాల అధికారి సురేశ్ రెడ్డి, జిల్లా మేనేజర్ పౌర సరఫరాలు హరికృష్ణ మరియు మార్కెటింగ్ అధికారి నాగరాజు పాల్గొన్నారు.

## అక్రమంగా గంజాయి తరలిస్తున్న యువకుని అరెస్ట్



**116 గ్రాముల గంజాయి స్వాధీనం**

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బెల్లంపల్లి 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం అక్రమంగా తరలిస్తున్న యువకుని అదుపులోకి తీసుకోవడం జరిగిందని బెల్లంపల్లి రూరల్ సిఐ సయ్యద్ అఫ్జలుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బెల్లంపల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు లభించిన విశ్వసనీయ సమాచారం మేరకు బెల్లంపల్లి రైల్వే స్టేషన్ ముందు అక్రమంగా గంజాయిని తరలిస్తున్న బెల్లంపల్లి పట్టణంలోని నెంబర్ 2 ఇంక్లైన్ బస్తీ కి చెందిన పెయింటింగ్ పని చేసే నాగమల్ల దత్తాత్రేయ (30)వ్యక్తిని అదుపులోకి తీసుకొని, తనిఖీ చేయగా, అతని వద్ద నుండి 116 గ్రాముల గంజాయి లభ్యం అయ్యిందని తెలిపారు. ఈ మేరకు పంచనామ నిర్వహించి, అనంతరం యువకుడిని బెల్లంపల్లి 2 టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించి, కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో బెల్లంపల్లి టూ టౌన్ ఎస్ఐ కే మహేందర్,స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధ్యాన్ చంద్ జన్మదినం సందర్భంగా క్రీడా పోటీలు నిర్వహణ



**జిల్లాలో క్రీడలకు ప్రత్యేక సంస్కృతిని అభివృద్ధి చేయాలి**

**క్రీడలు శారీరక మానసిక దృఢత్వానికి ఎంతో తోడ్పడునందిస్తాయి**

**టీఎన్జీవోస్, టీజీవోస్, ట్రేసా ఆధ్వర్యంలో వివిధ శాఖల ఉద్యోగులకు జిల్లాలో ప్రతి సంవత్సరం క్రీడలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలి.**

**హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ జన్మదినం సందర్భంగా క్రీడా పోటీలు నిర్వహణ**

**వివిధ క్రీడలలో పాల్గొని ప్రతిభ చూపించి**

**బహుమతులు గెలుచుకున్న ఉద్యోగులకు అభినందనలు**


**అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు**

టైమ్స్ ఆఫ్ వార్త-మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

జిల్లాలో క్రీడలకు ప్రత్యేక సంస్కృతిని అభివృద్ధి చేయాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు తెలిపారు గురువారం స్థానిక మెదక్ స్టేడియం నందు జిల్లా క్రీడల శాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖల ఉద్యోగులకు , చేపట్టిన వివిధ క్రీడా పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు బహుమతుల ప్రధాన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొని బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారత హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యానచంద్ జయంతి సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ జిల్లా క్రీడల శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాలు ఏర్పాటు చేయడం హర్షణీయమని అన్నారు. క్రీడలు విద్యార్థులకు శారీరక, మానసిక ఆరోగ్యం దృఢంగా ఉండేందుకు సహకరిస్తాయని, అలాగే క్రీడలు రోజువారీ జీవితంలో భాగంగా ఉండాలన్నారు. మేజర్ ధ్యాన్ చంద్ స్ఫూర్తితో యువత హాకీ వంటి క్రీడల్లో ప్రావీణ్యం సాధించాలన్నారు. టీఎన్జీవోస్, టీజీవోస్, ట్రేసా ఆధ్వర్యంలో వివిధ శాఖల ఉద్యోగులకు జిల్లాలో ప్రతి సంవత్సరం క్రీడలు నిర్వహించే విధంగా చర్యలు సమన్వయంగా వ్యవహరించాలని చెప్పారు. ఒలింపిక్స్ లో 4 సార్లు స్వర్ణ పతకాలు గెలిచిన ధ్యాన్ చంద్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని క్రీడల్లో ప్రతిభ కనబర్చాలన్నారు. అంతేకాకుండా క్రీడల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు ప్రొఫెషనల్ ప్లేయర్స్ గా ఎదిగి, ఒలింపిక్స్ కు దేశానికి ప్రాతినిధ్యం వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి వై. దామోదర్ రెడ్డి, టీఎన్జీవోస్ ప్రెసిడెంట్ నరేందర్, జిల్లా రెవిన్యూ అసోసియేషన్ అధ్యక్షులు మహేందర్ గౌడ్ సంబంధిత వ్యాయామ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరు, భీమారంలో టీఎస్ఎంసి,ఐఎంఏ బృందం దాడులు

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి



జిల్లాలోని చెన్నూరు, భీమారం మండలాలలోని ప్రాథమిక వైద్య కేంద్రాలపై గురువారం తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్(టీఎస్ఎంసి), ఐఎంఏ బృందం ఆకస్మిక దాడులు నిర్వహించింది. ఈ సందర్భంగా చెన్నూరు పట్టణంలోని శ్రీ కిరణ్ ఆసుపత్రి నిర్వహిస్తున్న బండారి లక్ష్మణ్, భీమారంలో రంజిత్ కుమార్ అను ఇరువురు నకిలీ వైద్యులను గుర్తించినట్లు తనిఖీ బృందం తెలిపింది. వీరి వద్ద పెద్ద సంఖ్యలో యాంటీబయాటిక్స్, నొప్పి మందులు, ఫ్లూయిడ్స్, ఇతర హై షెడ్యూల్ మందులను గుర్తించి, సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. అనంతరం నకిలీ వైద్యులపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

## గుర్తింపు పత్రం లేక పరిష్కారం కానీ సమస్యలు



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించి 8 నెలలు పూర్తయిన గెలిచిన సంఘానికి గుర్తింపు పత్రం ఇవ్వకపోవడంతో కార్మికుల అనేక సమస్యలు పెండింగ్లో ఉండి, కార్మికులు ఇబ్బంది పడడంతో పాటు ఆర్థికంగా సైతం నష్టం నష్టపోతున్నారని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ తెలిపారు. యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్మిక సమస్యలపై పోరాటంలో భాగంగా గురువారం ఏరియాలోని ఏరియా సివిల్ విభాగం కార్యాలయంలో సివిల్ సూపర్వైజర్లు ప్రదీప్, రాకేష్, శ్రీహరి లకు పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా అల్లి రాజేందర్ మాట్లాడుతూ, సింగరేణి ఎన్నికల్లో గెలిచిన సంఘమైన ఏఐటీయూసీ గుర్తింపు పత్రం తీసుకొని, ఒప్పందాలు చేసుకోవాల్సి ఉండగా, గుర్తింపు పత్రం తీసుకోకపోవడంతో కార్మికుల సమస్యలు అనేకం పెండింగ్లో ఉన్నాయన్నారు. గుర్తింపు పత్రం లేక, సమావేశాలు నిర్వహించకపోవడంతో అలవెన్సులపై ఐటీ మాఫీ కోలిండియా ఒప్పందాన్ని సింగరేణిలో అమలు చేయకపోవడంతో కార్మికులు లక్షల రూపాయలు నష్టపోతున్నారని, పలు కార్మిక క్వార్టర్లు కబ్జాకు గురవుతున్నాయని ఆరోపించారు. అదేవిధంగా కార్మికుల సొంతటి కలను అమలు చేయడం వంటి దీర్ఘ కాలిక సమస్యలతో పాటు మస్టర్లు నిండిన బదిలీ వర్కర్ కార్మికులను రెగ్యులరైజ్ చేయడం, సింగరేణికి రావాల్సిన బకాయలను ఇప్పించి, ఆర్థికంగా బలోపేతం చేయడం, లాభాలను తెలిపి, కార్మికులకు 35 శాతం లాభాల వాటా ఇవ్వడం వంటివి పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. ఏరియాలో యాక్టింగ్ ప్రమోషన్లు ఇవ్వడం వంటి తదితర సమస్యల పరిష్కారం కొరకు గెలిచిన సంఘం గుర్తింపు మాత్రం తీసుకొని, సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిట్ కార్యదర్శి రాజ్ కుమార్, ఏరియా ఆర్గనైజర్లు భేతి భరత్, కల్వల శ్రీనివాస్, నాయకులు జావిద్ హుస్సేన్, నరసయ్య, వెంకటేష్, రాజేందర్, కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## విష జ్వరాలు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి



**అవసరమైన వైద్య సేవలను అందుబాటులో ఉంచాలి**

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

జిల్లాలో విస్తరిస్తున్న విష జ్వరాలు, మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికెన్ గున్యా తదితర వాటి నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో అవసరమైన డాక్టర్లు, వైద్య సిబ్బందిని, మందులను అందుబాటులో ఉంచాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు అల్లి సాగర్ గురువారం ప్రకటనలో జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారిని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారీ వర్షాల కారణంగా జిల్లాలో విష జ్వరాలు రోజురోజుకు పెరుగుతున్నాయని, గ్రామాల్లో, పట్టణాల్లో కుటుంబాలకు కుటుంబాలే మంచన పడుతున్నాయని, ముఖ్యంగా గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్య లోపించడంతో పరిస్థితి మరింత తీవ్రంగా మారిందన్నారు. ప్రతి సంవత్సరం సీజనల్ వ్యాధుల నియంత్రణకు తాత్కాలిక ఉపశమన చర్యలు తీసుకోవడం తప్ప, శాశ్వత పరిష్కార చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం అధికారికంగా నమోదైన కేసుల సంఖ్య కంటే వాస్తవంగా చాలా కేసులు నమోదవుతున్నాయని, డెంగ్యూ, విష జ్వరాల వల్ల అక్కడక్కడ మరణాలు సంభవించాయని వార్తలు సైతం వినిపిస్తున్నానన్నారు. మంచిర్యాల, బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలు రోగులతో నిండిపోతున్నాయని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, బెడ్లు, డాక్టర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, వైద్య పరికరాలు లేవని ఆరోపించారు. చాలా చోట్ల ప్లేట్ లేట్స్ నిర్ణయించే పరికరాలు అందుబాటులో లేవని, దీంతో పేద, మధ్య తరగతి రోగులు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారని, దీని ఆసరా చేసుకున్న వారు అవసరం లేని వైద్య పరీక్షలు, బెడ్ చార్జీలు, ఇతర చార్జీల పేరుతో దోపిడీ గురి చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో ప్రైవేటు ఆసుపత్రికి వెళుతున్న రోగుల నుండి ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారని, ప్రైవేటు ఆస్పత్రులను నియంత్రిస్తూ, వాటిపై నిఘా పెంచాలని కోరారు. ప్రజా ఆరోగ్యం క్షీణిస్తున్న ప్రస్తుత తరుణంలో తక్షణమే అన్ని గ్రామాలలో, ప్రాంతాలలో మొబైల్ టీమ్ లు ఏర్పాటు చేసి, వైద్య క్యాంపులు నిర్వహించి, ప్రజలకు వైద్య సహాయం అందించాలన్నారు. అవసరమైతే సంచార వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి, గ్రామీణ ప్రజలకు వైద్య సౌకర్యం అందించాలన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

చింతకాని మండల కేంద్రంలోతెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిమల్లు భట్టి విక్రమార్కమరియు తెలంగాణ వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు సిఫార్సుతో సుమారు 15 లక్షల రూపాయలతో మంజూరైన చెక్కులను మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 30.మంది లబ్ధిదారులకు ఈరోజు కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.కార్యక్రమంలో.చింతకాని మండల ఎంపీపీ కోపూరి పూర్ణయ్య ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున, కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, పాతర్లపాడు మాజీ ఎంపీటీసీ బొర్రా ప్రసాద్, పందిళ్ళపల్లి ఎంపీటీసీ ఓర్సు వీరభద్రం,మహిళా మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి, బీసీ సెల్ అధ్యక్షులు సట్టు వెంకటేశ్వర్లు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్ కే పాషా,ఎస్సీ సెల్ అధ్యక్షులు వనం చెన్నప్ప, ఆర్కే, (కంచుమర్తి రామకృష్ణ) చింతకాని గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్ కే అబ్దుల్ మజీద్, ఆలస్యం బసవయ్య, గొర్రె మచ్చు ఈశ్వరమ్మ,మధిర సోషల్ మీడియా కోఆర్డినేటర్ అనిల్ కుమార్ వెర్పుల, వివిధ అనుబంధ సంఘ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు అండగా ఉంటా




**యువజన కాంగ్రెస్ నేత మహంత్ అర్జున్ కుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

క్రీడాకారులు క్రీడల పట్ల మక్కువ కలిగి ఉండి, అంకితభావం, పట్టుదలతో క్రీడా స్ఫూర్తికి చాటి చెబుతున్న క్రీడాకారులకు ఎల్లప్పుడూ అండగా ఉండి, వారికి సహాయ సహకారాలు అందిస్తామని యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మహంత్ అర్జున్ కుమార్ తెలిపారు. గురువారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో క్రీడాకారుడు శనిగారపు క్రాంతి ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా అర్జున్ కుమార్ మాట్లాడుతూ, ముందుగా క్రీడాకారులకు, ప్రజలందరికీ జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. క్రీడలు అంటే కేవలం గెలుపు ఓటములు మాత్రమే కావని, విలువలు నేర్చుకోవాలని సూచించారు. జట్టు కృషి, క్రమశిక్షణ, సరసమైన ఆట తో క్రీడలలో రాణించడానికి క్రీడాకారులు కృషి చేసి, దేశానికి, ప్రాంతానికి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి పాషా, యువజన కాంగ్రెస్ నాయకులు ఓరగంటి సురేందర్, సంపత్, శనిగారపు సాగర్, శ్రీనివాస్, మోహన్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## బకాయిలు వసూలు చేసి సింగరేణిని బలోపేతం చేయండి



**ఎస్సీఈయు ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్**

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

సింగరేణికి రావలసిన బకాయిలను వసూలు చేసి, సింగరేణిని ఆర్థికంగా బలపరచాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ డిమాండ్ చేశారు. యూనియన్ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా చేస్తున్న కార్మిక సమస్యలపై పోరాటంలో భాగంగా గురువారం ఏరియాలోని కేకే ఓసిపిలో ఓసిపి మేనేజర్ రామారావు కు వినతిపత్రం అందజేశారు. అనంతరం రాజేందర్ మాట్లాడుతూ, సింగరేణిలో ఎన్నికలు నిర్వహించి, గుర్తింపు పత్రం ఇవ్వకపోవడం వలన కార్మికుల పలు సమస్యలు పెండింగ్లో ఉన్నందున, గెలిచిన సంఘాలకు గుర్తింపు పత్రం ఇవ్వాలని లేదా అప్పటివరకు అన్ని యూనియన్లతో కార్మిక సమస్యలపై సమావేశాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. గత వారం రోజులుగా ఆందోళనలు చేస్తున్న సింగరేణి యాజమాన్యం లాభాల ప్రకటన చేయకపోవడం సరైనది కాదన్నారు. అదేవిధంగా రిటైర్డ్ కార్మికులకు రావాల్సిన పెన్షన్, పెన్షన్ బకాయిలు ఇవ్వాలని, 2011 నుండి కోలిండియాలో అమలవుతున్న అలవెన్సులపై ఐటి మాఫీ ఒప్పందాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి కి భవిష్యత్తు ఉండేలా కొత్తగనులను వేలం పాటలు లేకుండా, కేటాయింపులు చేసుకునేలా, ప్రభుత్వంతో సంప్రదింపులు చేయాలన్నారు. గుర్తింపు పత్రంపై యాజమాన్యం సైతం స్పందించి, ఎందుకు ఇవ్వడం లేదో కార్మికులకు తెలియజేస్తే, పలు అనుమానాలు దూరం అవుతాయని, ఏఐటీయూసీ సైతం ఈ విషయంపై స్పందించి, ఎందుకు యాజమాన్యం గుర్తింపు పత్రం ఇవ్వడం లేదో తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓసిపి అసిస్టెంట్ పిట్ కార్యదర్శి మహమ్మద్ ఆరిఫ్, ఏరియా ఆర్గనైజర్లు భేతి భరత్, కల్వల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాకు గురైన సాయికుంట చెరువు శిఖం భూమిని కాపాడాలి



టైమ్స్ ఆఫ్ వార్తం-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

కబ్జాకు గురైన జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని సాయికుంట చెరువు శిఖం భూమిని కబ్జాదారుల నుండి కాపాడాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని పట్టణ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ కు ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ, మంచిర్యాల పట్టణం అభివృద్ధి చెందిన కొద్ది పట్టణంలోని చెరువులను కబ్జాలు గురవుతున్నాయని ఆరోపించారు. ప్రభుత్వం ఒకపక్క చెరువులను కాపాడి, వ్యవసాయానికి వెన్నుదన్నుగా ఉండాలంటే, మరోపక్క రియల్ వ్యాపారులు స్థానిక రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల సహకారంతో పట్టణంలో ఉన్నటువంటి చెరువులను కబ్జాలు చేస్తూ, అక్రమ వెంచర్లు వేస్తున్నారని ఆరోపించారు. మంచిర్యాల మున్సిపాలిటీ పాలకవర్గం ప్రతిపాదించిన సాయి కుంట చెరువు సుందరీకరణ పనుల్లో భాగంగా చెరువు పూర్వపు హద్దులను వదిలి, కరకట్టలు పోయడం వల్ల, ప్రభుత్వ ఆశయం దెబ్బతినడం పాటు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొందరికి వరంగా మారిందని తెలిపారు. సాయి కుంట చెరువు విషయంలో గతంలో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని, ఆ ఫిర్యాదుతో అధికారులు ఎఫ్టిఎల్ ఏర్పాటు చేసి, శిఖం భూమిని వదిలేశారన్నారు. దీనితో రియల్ ఎస్టేట్ వ్యాపారులు శిఖం భూమిని కబ్జా చేసి, జోరుగా వెంచర్లు వేసి, అక్రమ వ్యాపారాలు చేస్తున్నారని ఆరోపించారు. అధికారులు వెంటనే విచారణ చేసి, కబ్జాకు పాల్పడిన వారిపై క్రిములు కేసులు నమోదు చేసి, చెరువును కాపాడాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ సల్మాన్ పాషా, ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు జుమ్మిడి గోపాల్, నేషనల్ స్టూడెంట్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పూరెల్ల నితీష్, టివిఎస్ జిల్లా అధ్యక్షుడు రేగుంట క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలో విద్య,వైద్యానికి మొదటి ప్రాధాన్యత





### ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### పదేళ్లలో నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదు

### చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, విద్య, వైద్యానికే కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. జిల్లాలోని చెన్నూరు నియోజకవర్గంలోని భీమారం మండల కేంద్రంలో కోటి 43 లక్షల వ్యయంతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, అదేవిధంగా జైపూర్ మండలం వేలాల గ్రామంలో 20 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న హెల్త్ సబ్ సెంటర్ కు గురువారం ఆయన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ చెన్నూరు నియోజకవర్గానికి రెండు పీహెచ్సీలు, ఒక హెల్త్ సబ్ సెంటర్ మంజూరు అయ్యాయని, నిధులు సైతం డిహెచ్ఎంవోకు వచ్చాయని తెలిపారు. నేడు శంకుస్థాపన చేసిన పనులను ఆరు నెలల్లో పూర్తి చేస్తామన్నారు. హెల్త్ సబ్ సెంటర్ల ఏర్పాటుతో గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం సులభతరమవుతుందన్నారు. రాష్ట్రంలో కొలువైన ప్రజా ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. గడిచిన పదేండ్లలో నియోజకవర్గంలోని క్యాతనపల్లి, మందమర్రి, చెన్నూరు మున్సిపాలిటీలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆరోపించారు. రోడ్లు సైడ్ డ్రైనేజీలు, త్రాగునీటి సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మూడు మున్సిపాలిటీలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి, డ్రైనేజీ, రోడ్లు నిర్మిస్తున్నామని హామీ ఇచ్చారు. మందమర్రి మున్సిపాలిటీలోని ఊరు మందమర్రి గ్రామంలో 155 లక్షల రూపాయల డిఎంఎఫ్టి నిధులతో సైడ్ డ్రైనేజీ పనులు చేపట్ట నున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో సవిత మనోహర్‌కు ఆత్మీయ వీడ్కోలు



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

సింగరేణి ఏరియా లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఏరియాలోని ఇల్లందు క్లబ్ లో ఏ సవితా మనోహర్ కు సభ్యులు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. అదే విధంగా జి స్వరూపా రాణి దేవేందర్ కు హార్దిక స్వాగతం పలికారు. సందర్భంగా వీరిరువురిని లేడీస్ క్లబ్ సభ్యులందరూ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విఎస్ లక్ష్మీ రఘుకుమార్, క్లబ్ కార్యదర్శి శ్రీవాణి, కోశాధికారి కవిత, కమిటీ సభ్యులు సుజాత, ఊర్మిళ, సుప్రియ పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకుల ధరలు నియంత్రించాలి



### సెప్టెంబర్ 2న చలో కలెక్టరేట్ ను జయప్రదం చేయండి

### సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిత్యావసర సరుకుల ధరలు నియంత్రించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, హనుమకొండలో నిర్వహించిన సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా, సెప్టెంబర్ 2న నిర్వహించా చలో కలెక్టరేట్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించే ధర్నా, నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎలాంటి షరతులు లేకుండా 2 లక్షల రూపాయల రుణమాఫీ చేయాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీకి సిపిఐ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా సెప్టెంబర్ 11 నుండి 17 వరకు నిర్వహించా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలన్నారు. కేంద్రంలో బిజెపి మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో, కేవలం వారికి నచ్చినటువంటి రాష్ట్రాలకే ఎక్కువ బడ్జెట్ కేటాయించి, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్న రాష్ట్రాలకు బడ్జెట్ కేటాయించకపోవడం, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అవుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కామెర దుర్గారాజ్, సహాయ కార్యదర్శి బియ్యపు పద్మ, నాయకులు రాయబారపు వెంకన్న, సమెందర్, రసూల్, దొంతుల రాజన్న, కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా మద్దేలమ్మ తల్లి బోనాల వేడుకలు

### పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో



టైమ్స్ ఆఫ్ వార్త-వలిగొండ

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని పద్మశాలి సంఘం అధ్యక్షులు ఐటిపాముల రవీందర్ మరియు పద్మశాలి సంఘం సభ్యుల ఆధ్వర్యంలో. ఈరోజు అంగరంగ వైభవంగా మద్దెలమ్మ తల్లికి ఘనంగా బోనాలు భక్తిశ్రద్ధలతో సమర్పించినారు. పద్మశాలి సంఘం కుటుంబ సభ్యులు ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి కుంకుమార్చన కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఐటిపాముల బ్రదర్స్ ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమంలో ఐటిపాముల ప్రభాకర్ ఐటిపాముల కుమార్ ఐటి పాముల సత్యనారాయణ రాపోలు శ్రీనివాస్ .సాయిని యాదగిరి .గంజి నారాయణ . డాక్టర్ నామాల రవి. దొంత శంకరయ్య. తవుట రాములు .వెంకటేశం నామాల జగన్ . విగ్నేష్ మరియు పద్మశాలి సంఘం కుటుంబ సభ్యులు కుల పెద్దలు అందరూ పాల్గొని బోనాలు సమర్పించినారు. అధ్యక్షులు ఐటిపాముల రవీందర్ మీడియాతో మాట్లాడుతూ. మా ద్దేలతల్లి కి బోనాలు ఘనంగా సమర్పించినామని అందుకు సహకరించిన మరియు కుల పెద్దలకు పద్మశాలి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి





### పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి మార్నింగ్ వాక్

### సమస్యలపై ప్రజలతో నేరుగా ఆరా

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

ప్రజల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో నిరంతరం కృషి చేస్తానని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి మరో మారు స్పష్టం చేశారు. గురువారం మార్నింగ్ వాక్ లో ఆయన పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని ఊరు మందమర్రి, ఎర్రగుంటపల్లి గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ద్విచక్ర వాహనంపై వాడవాడల తిరుగుతూ, ప్రజలతో వారి సమస్యలను ఆరా తీసి, సమస్యలను పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా ప్రజలు డ్రైనేజీ, త్రాగునీటి, రోడ్డు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా, వీలైనంత త్వరగా మురికి కాలువల నిర్మాణం చేపట్టి, అనంతరం రోడ్డు నిర్మాణ పనులు చేపడతామని, సమస్యలన్నింటిని త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఊరు మందమర్రి వాగుపై వంతెన నిర్మాణం చేయాలని, వంతెన లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టి తీసుకురాగా, వంతెన ప్రతిపాదనలు తయారు చేయాల్సిన సంబంధిత అధికారులను ఆదేశించారు. పట్టణంలో పందుల సంచారం అధికంగా ఉందని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టి తీసుకు రావడంతో సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వ పశు వైద్యశాలలో మందుల కొరతపై సంబంధిత వైద్యునితో ఫోన్ లో మాట్లాడి, కావాల్సిన మందులు అందుబాటులో ఉంచాల్సిందిగా సూచించారు. అదేవిధంగా విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఫోన్ లో ఆదేశించారు. అనంతరం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బొలిశెట్టి రాధ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ ఇంజనీర్ ఏ అచ్యుత్, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రేషన్ కార్డు లేని రైతుల కుటుంబ సభ్యుల వివరాలు సేకరణ

### మండల వ్యవసాయ అధికారి కొండూరు విజయభాస్కర్ రెడ్డి


టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల పరిధిలో ఆళ్లపాడు గ్రామంలో రేషన్ కార్డు లేని రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి కొండూరి విజయ భాస్కర్ రెడ్డి గురువారం ఆళ్లపాడు గ్రామంలో నిర్వహించిన సర్వేలో మొత్తం 110 రైతు కుటుంబ సభ్యులకు గాను, 80 రైతు కుటుంబ సభ్యుల నిర్ధారణ చేయడం జరిగింది. షెడ్యూల్ ప్రకారం రేషన్ కార్డు లేని రైతులు ఆయా గ్రామాలలో ధ్రువీకరణ పత్రంతో పాటు, కుటుంబ సభ్యుల ఆధార్ జిరాక్సులు, లోన్ అకౌంట్ జిరాక్సులు వంటి వివరాలతో మండల వ్యవసాయ అధికారి మరియు వ్యవసాయ విస్తరణ అధికారుల బృందాన్ని సంప్రదించాలి అని వివరించారు. షెడ్యూలు ప్రకారం (30-08-2024)నాడు బోనకల్ రైతు వేదిక నందు కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమం నిర్వహించ డం జరిగుతుంది కావున అర్హత ఉన్నటువంటి రైతులు గమనించి సంబంధిత పత్రాలతో వ్యవసాయ శాఖ బృందాన్ని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు బంధం రజిత, షేక్ హుస్సేన్ సాహెబ్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## గాజులరామారంలో శ్రీ వినాయక స్వగృహ స్వీట్స్ రెండవ శాఖను ప్రారంభించిన ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



మల్లారెడ్డి నగర్ గాజులరామారంలో శ్రీ వినాయక స్వగృహ స్వీట్స్ రెండవ శాఖను కమతం గోపి కుటుంబరావు దంపతుల ఆహ్వానం మేరకు కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి నూతన షాపును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతు దంపతులు ఇరువురు రెండవ శాఖను ప్రారంభించి వారితోపాటు,మరి కొంతమందికి ఉపాధి కల్పించడం అభినందనీయమని , ప్రభుత్వ ఉద్యోగాలు పై ఆధారపడకుండా యువత తమతో పాటు ఇతరులకు కూడా ఉపాధి కల్పిస్తున్న వారికి ప్రభుత్వాలు తక్కువ వడ్డీతో రుణాలు ఇచ్చి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్ ,కలిగినీడి ప్రసాద్ ,అడబాల షణ్ముఖ , శ్రీనివాస్ గోవింద, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ ఇమేజ్ పెంచేలా గణేష్ ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)..

భద్రత, ట్రాఫిక్ ఇతర ఇబ్బందులు తలెత్తకుండా చూసుకునే అవకాశం ఉంటుం దన్నారు. మొత్తం విగ్రహాలను హుస్సేన్ సాగర్‌లోనే కాకుండా ఇతర చెరువుల్లోనూ నిమజ్జనం చేసే అవకాశాన్ని పరిశీలించాలని సూచించారు. సరూర్‌నగర్‌తో పాటు పలు చెరువులు నీటితో ఉన్నాయనీ, ఏ ప్రాంతంలోని విగ్రహాలు ఆ ప్రాంతంలోని చెరువుల్లో నిమజ్జనం చేస్తే హుస్సేన్ సాగర్ వద్ద రద్దీ తగ్గడంతో పాటు ఆయా చెరువుల వద్ద నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లను ప్రభుత్వం ముందుగానే చేసే వీలుంటుందన్నారు. ఈ విషయంలో ఉత్సవ సమితి సభ్యులు, మండప నిర్వాహకులు ముందుగానే సమాచారం ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. నిమజ్జనానికి ముఖ్యతిథులుగా ఎవరినైనా పిలిస్తే ముందుగానే ప్రభుత్వానికి సమాచారం ఇవ్వాలనీ, అలాగే వీవీఐపీలు ఎవరైనా వచ్చే అవకాశముంటే ముందుగా తెలియజేస్తే పోలీసు శాఖ వారి రాకపోకలకు రూట్ క్లియరెన్స్ చేయడంతో పాటు తగిన భద్రత ఏర్పాటు చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. నిమజ్జన ఊరేగింపు త్వరగా ప్రారంభిస్తే త్వరగా కార్యక్రమాన్ని ముగించుకోవచ్చునీ, ఫలితంగా భక్తులు ట్రాఫిక్, ఇతర ఇబ్బందులు బారిన పడకుండా చూసుకోవచ్చున్నారు. ఉత్సవాల నిర్వహణకు సంబంధించి నగరం పరిధిలోని నలుగురు లోక్‌సభ సభ్యులు, ఎమ్మెల్యేల అభిప్రాయాలను తీసుకోవాలని ముఖ్యమంత్రి పోలీసులను ఆదేశించారు. సెప్టెంబరు 16న మిలాద్ ఉన్ నబి, 17న తెలంగాణలో వివిధ రాజకీయ పార్టీలు పలు కార్యక్రమాలు చేపడతాయని, అందువలన అన్ని కార్యక్రమాలకు సక్రమమైన ప్రణాళికతో ముందుకు సాగాలని, ఎక్కడా ఎటువంటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలని పోలీసులను ముఖ్యమంత్రి ఆదేశించారు. సమావేశంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనరసింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, షబ్బీర్ అలీ, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎమ్మెల్సీ ఏ.వి.ఎన్.రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
30-08-2024
7

## సంతోష్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నేత దుర్గం అశోక్



టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

ఇటీవల ప్రమాదవశాత్తు తాటి చెట్టు నుండి పడి, మృతి చెందిన జిల్లాలోని చెన్నూరు నియోజకవర్గ చెన్నూరు మండల బావురావుపేట బిజెపి పార్టీ పోలింగ్ బూత్ అధ్యక్షుడు ముక్కెర సంతోష్ గౌడ్ కుటుంబాన్ని బుధవారం బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ పరామర్శించారు. ఈ సందర్భంగా సంతోష్ గౌడ్ కుటుంబానికి బీజేపీ పార్టీ అండగా ఉండి, ఆదుకుంటుందని, వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి చెన్నూరు మండల అధ్యక్షుడు మోర్ల శంకర్, ప్రధాన కార్యదర్శులు దుర్గం రాజాబాపు, బుర్ర రాకేష్ గౌడ్, కోటపల్లి మండల అధ్యక్షుడు మంత్రి రామయ్య, మండల ఇంచార్జ్ కాసెట్టి నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర కాలనీలో కమ్యూనిటీ హాల్‌కు భూమి పూజ ప్రారంభోత్సవం



### డిసిసి అధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి సౌజన్యంతో

టైమ్స్ ఆఫ్ వార్త-వలిగొండ

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలోని వెంకటేశ్వర నగర్ కాలనీలో. ఈరోజు మాజీ జెడ్పిటిసి వాకిటి పద్మా ఆనంత్ రెడ్డి కమ్యూనిటీ హాల్ కు భూమి పూజ నిర్వహించి ముగ్గు పోసినారు. మరియు వెంకటేశ్వర కాలనీలోని గణేష్ మండపం కోసము యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మరియు వెంకటేశ్వర కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు వాకిటి అన%శీ%త్ రెడ్డి సొంత నిధులతో గణేష్ మండపం కు భూమి పూజ చేసినారు. మీడియాతో మాట్లాడుతూ వెంకటేశ్వరకాలనీ అభివృద్ధికి కావాల్సిన నిధులు ఎమ్మెల్యే ద్వారా తీసుకొచ్చి కాలనీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో జేల్లా నరేందర్ కార్యదర్శి సభ్యులు సుధాకర్రెడ్డి హౌసింగ్ ఏఈ సందీప్ రెడ్డి మోహన్ హరి నరసింహ కాలనీ సభ్యులు పెద్దలు పాల్గొన్నారు.

# రైతులందరికీ బేశేరత్తుగా రుణమాఫీ చేయాలి

## షరతులు లేని రుణమాఫీ రైతులకు అందివ్వాలి : జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య

టైమ్స్ ఆఫ్ వార్త-సూర్యాపేట ప్రతినిధిల (పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి నియోజకవర్గం నాగారం మండలం కేంద్రంలో ఎలాంటి షరతులు లేకుండా రుణమాపి వర్తించాల ని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా. ఆగస్టు 15 వరకు రుణమాఫీ పూర్తి చేస్తామని చెప్పినప్పటికీ ఆగస్టు చివరి వరకు కూడా 50 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం అన్నారు. గురువారం సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ లో భాగంగా నాగారం తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి మంత్రుల ప్రకటనలు రైతులను ఆందోళనకు గురి చేస్తున్నాయని అధికారంలోకి రాకముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఒక్క రైతుకు 2.లక్షలు రుణమాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కుటుంబం ఆధారంగా రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఈ మాటలు కూడా కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకోలేదని ఆరోపించారు. మూడు విడతలుగా చేస్తామని ఈ మూడో విడతలో కూడా 2 లక్షల పైన ఉన్న వారికి రుణమాఫీ చేయలేదనిఅన్నారు. బ్యాంకర్లు కూడా రైతుల విషయంలో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు బ్యాంకుల ముందు క్యూ లైన్ లో నిలబడాల్సిన వస్తుందని అన్నారు. ఈ విధానాలతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, తమకు రుణమాఫీ అవుతుందో లేదో అని ఆందోళన పడుతు న్నారన్నారు. వర్షాకాలం పంటలకు కూడా బ్యాంకర్లు రుణాలు ఇవ్వలేదని దీనితో ఖరీఫ్ పంట పెట్టుబడికి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం ముఖ్యమంత్రి ఆలోచించిరైతులకు చేయాలని కోరారు. రోజుకో మాట మాట్లాడి రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా రెండు లక్షల రుణమాఫీకి కట్టుబడి వెంటనే రైతుల ఖాతాలో వెయ్యాలని, లేని పక్షంలో రైతులను కలుపు కొని పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులుకడెం లింగయ్య, సిపిఎం మండల కార్యదర్శికడెం కుమార్,మండల కమిటీ సభ్యులుకండె బిక్షం,ఎల్లమ్మ,మల్లమ్మ,వెంకటమ్మ పాల్గొన్నారు.

## వెంపటి గ్రామ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో పానుగంటి సుమతీ దేవి స్మారకార్థం క్రీడలు




### దాయం ఝాన్సీ రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో
### ముఖ్యఅతిథిగా క్రీడలు ప్రారంభించిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

టైమ్ ఆఫ్ వార్త-సూర్యాపేట జిల్లా ప్రతినిది, (పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండల కేంద్రంలో వెంపటి ప్రాథమిక పాఠశాల ఆవరణలో పానుగంటి సుమతీ దేవి స్మారకార్థం క్రీడలు నిర్వహించారు. స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడా పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తుంగతుర్తి శాసన సభ్యులు గౌరవ శ్రీ మందుల సామేలు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులు క్రీడలను ప్రోత్సహించినట్టయితే పలువురు క్రీడాకారులుగా రాణిస్తారని, స్పోర్ట్స్ కోటాలో వారికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అందుకు పోలీస్ ఉద్యోగాలలో వెంపటి గ్రామమే ఆదర్శమని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై సైతం దృష్టి సారించాలని రెండు రోజులపాటు జరగనున్న క్రీడల్లో రాణించే విద్యార్థులకు జిల్లాస్థాయి రాష్ట్రస్థాయిలో పాల్గొనే అవకాశం లభిస్తుందని తెలియజేశారు.తొలుత జాతీయ జెండా ఎగుర వేశారు. మార్చ్‌ఫాస్ట్ లో విద్యార్థుల నుంచి గౌరవవందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దాయం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దాయం ఝాన్సీ రాజిరెడ్డి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విశ్రాంత ఉపాధ్యాయులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

### 25 వేల రూ. విరాళంగా ఇచ్చిన ఎమ్మెల్యే మందుల సామెల్

టైమ్స్ ఆఫ్ వార- సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారా మస్వామి దేవాలయం ప్రాంగణంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఉట్టి కొట్టే కార్యక్రమానికి 25వేల రూపాయలు విరాళం అందించిన తుంగతుర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ మందుల సామేలు గారు, ఇట్టి రూపాయలను యాదవ సంగం సోదరులకు అందించిన సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు గారు, తుంగతుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు యాదవ్ గారు,అక్కినపల్లి నరేష్, వీరబోయిన రాముల యాదవ్,వీరబోయిన గంగరాజు యాదవ్ పాల్గొన్నారు.అదే విధంగా యాదవ సోదరులకు రూ.25 వేలు విరాళంగా ఇచ్చిన బిజెపి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు ఇట్టి రూపాయలు బిజెపి పార్టీ కార్యకర్తలచే విరాళం గా అందించారు. ఈ కార్యక్రమంలో మల్లెపాక సాయిబాబా, ఉప్పుల లింగయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## కేపీహెచ్బి రోడ్ నెంబర్ వన్‌లో చిరంజీవి హాస్పిటల్ ను ప్రారంబించిన డిప్యూటీ సీఎం బట్టి

### కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, శేరి సతీష్ రెడ్డి, సంజీవరావు, అరవింద్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం కేపీహెచ్బి రోడ్ నెంబర్ వన్ లో నూతనంగా నిర్మించిన చిరంజీవి హాస్పిటల్ ను గురువారం ప్రారంబించిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, శేరి సతీష్ రెడ్డి, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవరావు, మేకల మైకల్, అరవింద్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షరాలు రేష్మ, లుంగీ రాజు, రాజు ముదిరాజ్, శేషగిరిరావు, తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ 520 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కల్యాణ లక్ష్మి /షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 520 మంది లబ్ధిదారులకు 5,20,60,320/- ఐదు కోట్ల ఇరవై లక్షల అరవై వేల మూడు వందల ఇరవై రూపాయల ఆర్థిక సహాయాన్ని చెక్కుల రూపేణా లబ్ధిదారులకు అందచేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, శేరిలింగంపల్లి మండలం పరిధిలోని కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, మాదాపూర్, మియాపూర్, హఫీజ్పేట్, చందానగర్ ,భారతి నగర్(పార్ట్) డివిజన్ల పరిధిలోని పలువురికి కల్యాణ లక్ష్మి /షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 520 మంది లబ్ధిదారులకు 5,20,60,320/- ఐదు కోట్ల ఇరవై లక్షల అరవై వేల మూడు వందల ఇరవై రూపాయల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీ దిలీప్ కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్ , మంజుల రఘునాథ్ రెడ్డి తో కలిసి చెక్కుల రూపేణా అందచేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

## నేడు సుంకిశాల గ్రామంలో రేణుకఎల్లమ్మ, ఓనమైమ్మ అమ్మవారి నూతన విగ్రహాలు ప్రతిష్టాపన

### విగ్రహాల దాత డాక్టర్ ఉపేందర్ గౌడ్ శ్రీలత గార్ల సహకారంతో



టైమ్స్ ఆఫ్ వార్త-వలిగొండ

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో తేదీ శుక్రవారం.30/8/ 2024 రోజున ఉదయం 8 గంటల నుండి 1:00 వరకు గ్రామములో నూతన అమ్మవారి విగ్రహాల ప్రతిష్టాపన జరుగుతుంది. విగ్రహాల దాత డాక్టరు ఉపేందర్ గౌడ్ శ్రీలత గార్ల సహకారంతో . రేణుక ఎల్లమ్మ మరియు ఓనమైసమ్మ విగ్రహాలు గౌడ కులస్తులు అందరూ కలసి విగ్రహాల ప్రతిష్టాపన వైభవంగా జరిగిన తరువాత. సాయంత్రం నాలుగు గంటలకు శ్రీ కంఠమహేశ్వర స్వామి కి బోనాలు గౌడ సంఘం ఆధ్వర్యంలో. గౌడ కుటుంబ సభ్యులు. బోనాలు సమర్పించాలని కోరుతున్నారు. ఇట్లు గౌడ సంఘం సుంకిషాల.

## స్వర్ణ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించేందుకు వచ్చిన గవర్నర్ కు స్వాగతం పలికిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, అనంతరం గవర్నర్ స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

## హైడ్రా కమీషనర్ రంగనాథ్ ఐపీఎస్‌ని కలిసి వినతి పత్రం సమర్పించిన డా. సత్యం శ్రీరంగం

### కూకట్ పల్లి నియోజకవర్గంలో అనేక అక్రమ కట్టడాల మీద ఫిర్యాదు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గంలోని అన్ని చెరువుల మీద వెంటనే సమీక్ష జరిపి బఫర్ జోన్, ఎఫ్టిఎల్ జోన్ లలోని కబ్జాలను అరికట్టాలని వినతి పత్రం,మైసమ్మ చెరువులో జరిగిన అక్రమాలు, నాళా డైవెర్సన్ ని పరిశీలించాలని విజ్ఞప్తి.బాలానగర్ లో గడ్డి చేను దగ్గర 150 ఫీట్లు ఉన్న నాళాని పూడ్చి 40 ఫీట్లు చేసారు, దీనిపై విచారణ జరపాలి. కూకట్ పల్లి నియోజకవర్గంలోని అన్ని చెరువుల మీద వెంటనే సమీక్ష జరిపి బఫర్ జోన్, ఎఫ్టిఎల్ జోన్ లలోని కబ్జాలను అరికట్టాలని వినతి పత్రం సమర్పించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం....





**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శుక్రవారం, 30-08-2024



## ఎల్.బి.స్టేడియం ఫుట్ బాల్ పోటీల్లో పాల్గొన్న శ్రీ చైతన్య విద్యార్థినిలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



క్రీడలు విద్యార్థులకు శారీరక వ్యాయామంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని శ్రీ చైతన్య పాఠశాలల దిల్‌సుఖ్ నగర్ జోన్ ఏజీఎం సతీష్ అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో గురువారం ఫెడరేషన్ ఇంటర్నేషనల్ ఫుట్ బాల్ అసోసియేషన్ (ఫిఫా) సౌజన్యంతో తెలంగాణ ఫుట్ బాల్ అసోసియేషన్ (టిఎఫ్ఏ) ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడారంగంలో ఫుట్ బాల్ ఆట పై అవగాహన పెంపొందించుకొని పాల్గొనేలా ప్రోత్సాహాన్ని అందించేందుకు వివిధ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న 11 సంవత్సరాల లోపు విద్యార్థినులను ఎంపిక చేసి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా శ్రీ చైతన్య పాఠశాల హయత్ నగర్ ఖల్సా బ్రాంచ్ కు చెందిన 45 మంది విద్యార్థినులను ఎంపిక చేయడం జరిగింది. ఫుట్‌బాల్ ఆటలో పాల్గొన్న శ్రీ చైతన్య విద్యార్థినులకు నిర్వాహకులు ప్రత్యేకమైన ఫిఫా దుస్తులను అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఏజీఎం సతీష్, శ్రీ చైతన్య హయత్ నగర్ ఖల్సా బ్రాంచ్ ప్రధానోపాధ్యాయురాలు జె.కిరణ్మయి తో కలిసి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చదువు విజ్ఞానాన్ని పెంపొందిస్తే క్రీడలు శరీర దృఢత్వానికి ఉపయోగపడతాయన్నారు. శ్రీ చైతన్య పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా శ్రీ చైతన్య విద్యా సంస్థలు విద్యార్థులకు రొటీన్ కు భిన్నంగా పలు అంశాలపై అవగాహన కల్పించేలా నిత్య నూతనంగా నిరంతరం కృషి చేస్తుందన్నారు. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్ది తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిఈటి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాల నిర్వహణపై ఎమ్మెల్యే కృష్ణా రావు, జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్‌తో సమీక్షా

### ఉత్సవాల మొదటి రోజు నుండే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని శాఖల అధికారులు అప్రమత్తం గా ఉండాలి : కృష్ణా రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



వచ్చేనెల ఏడవ తారీఖున జరగనున్న వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్ తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు మాట్లాడుతూ రానున్న వినాయక చవితి ఉత్సవాలలో ప్రజలకు భక్తులకు కావాల్సిన మౌలిక వసతుల గురించి జిహెచ్ఎంసి, ఎలక్ట్రిసిటీ అధికారులతో, పోలీస్ అధికారులు, ట్రాఫిక్ అధికారులతో, ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వినాయక చవితి ఉత్సవాలలో రంగధాముని చెరువు వద్ద 7 క్రేనులను ఏర్పాటు చేస్తున్నామని, అదేవిధంగా భక్తులకు ప్రజలకు ఎలాంటి ఆటంకాలు జరగకుండా జిహెచ్ఎంసి అధికారులు శానిటేషన్, ఎలక్ట్రిసిటీ, వాటర్ వర్క్స్ అధికారులు పోలీసు అధికారులతో మాట్లాడుతూ గత సంవత్సరం ఉత్సవాలలో అన్ని విభాగాల వారు పనిచేయడం వల్ల ఎలాంటి ఆటంకాలు జరగలేదని రాబోయే వినాయక చవితి ఉత్సవాలలో ఎలక్ట్రిసిటీ అధికారులు రంగదాముని చెరువు వద్ద ఎలాంటి ఆటంకాలు కలగకుండా లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు అదేవిధంగా ట్రాఫిక్ పోలీసులకు భక్తులు విగ్రహాలు నిమర్జనానికి వచ్చే సమయంలో భక్తులకు వాహనాలను పార్కింగ్ చేయడం కొరకు ప్రైవేటు స్థల యజమానులతో మాట్లాడి పార్కింగ్ కావాల్సిన స్థలాన్ని ఇప్పించే ప్రయత్నం చేస్తామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హామీ ఇచ్చారు. శానిటేషన్ అధికారులు ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రతి రోజు శానిటేషన్ పర్యవేక్షణ చేయాలని అదేవిధంగా మొదటి రోజునుండే ఆరోగ్య శాఖ సిబ్బంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సబిహా గౌసుద్దీన్, మహేందర్, జిహెచ్ఎంసి అధికారులు, పోలీస్ అధికారులు ఎలక్ట్రిసిటీ అధికారులు, ఆర్టీసీ అధికారులు, అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గున్నారు...

## శ్రీ వెంకటేశ్వర స్వామీ వారి 23వ, కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ రవీందర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ సగర ఉప్పర సంఘం ఆధ్వర్యంలో ఆలయ కమిటీ అహ్వానం మేరకు శ్రీదేవి,భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామీ వారి 23వ, కల్యాణ మహోత్సవ కార్యక్రమానికి జీహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి విచ్చేసి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక హోమం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు డి.కృష్ణమూర్తి, నర్రా దేవేందర్ రెడ్డి,దేవాలయ కమిటీ చైర్మన్ ఎ.రాజ సాగర్,సగర సంఘం అధ్యక్షులు డి.లోకేష్ సాగర్,ప్రధాన కార్యదర్శి యం.జానకి రాములు సాగర్,కోశాధికారి ఏ.రవి సాగర్ ఇందిరా నగర్ అధ్యక్షులు గిరి సాగర్, ప్రధాన కార్యదర్శి అర్జున్,కోశాధికారి రాజు తోపాటు స్థానిక నాయకులు బంగారయ్యా,రమేష్, బాలాపీర్, డి.దామోదర్,మన్యం సాగర్, గోపి సాగర్, చక్రవర్తి, పరశురాం స్థానికులు పాల్గొనడం జరిగింది.

# యాదాద్రి జిల్లాలో కనుమరుగైపోయిన కుంటలు

- అధికారుల పర్యవేక్షణ లోపం.. చెరువులు,నాలాల భూముల కబ్జా చేసిన అక్రమార్కులు.
- భువనగిరి పెద్ద చెరువు ఎఫ్‌టిఎల్ పరిధిలో ఇంక్రీడియబుల్ ఇండియా కబ్జా..
- చెరువు మధ్యలో వేలిసిన రోడ్లు.. నీటి మట్టాన్ని ఆపేందుకు కట్టలు
- భువనగిరి పెద్ద చెరువు 240 ఎకరాలు..
- ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ పరిధిలో వెలసిన ప్లాట్లు
- చెరువు శిఖం భూమిలో అని సంబంధిత అధికారుల అనుమతులు చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు
- చారిత్రాత్మక మదీనా చెరువు మాయం
- యాదాద్రి జిల్లాకు హైడ్రా సంస్థ విస్తరించాలని ప్రజల డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి









హైదరాబాద్ కు కూతపెట్టు దూరంలో ఉన్న యాదాద్రి భువనగిరి జిల్లాల గ్రామాలలో అయుపట్టు లాంటి కుంటలు, చెరువుల భూములు కబ్జాలకు గురి కావడంతో కనుమరుగైపోతున్నాయి. వందలాది ఎకరాలలో విస్తరించి ఉన్న పెద్ద చెరువుల ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ పరిదులలో రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు దర్జాగా కబ్జా చేసి చెరువు శిఖం భూములను ప్లాట్లుగా మార్చేస్తు విక్రించుకొని కోట్లు గడుస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని పలువురు ఆరేపిస్తున్నారు. షామీర్ పేట వాగు ద్వారా ప్రవహించే సాగునీరు దిగువ ప్రాంతంలోని పెద్ద పెద్ద గొలుసు చెరువులు, కుంటలను నింపుతూ మూసి నది వైపు ప్రవహిస్తుంది. షామీర్ పేట వాగు దిగువ భాగంలోని అనేక చెరువులలో ని ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ లలో కలిగిన ప్రభుత్వ భూములను రియల్ టర్లు ఆక్రమించుకొని భూధందాలకు పాల్పడడంతో భవిష్యత్తులో ప్రభుత్వ చెరువులు కూడా కనుమరుగయ్యే ప్రమాదం పొంచి ఉందని సామాజికవేత్తలు ఆరోపిస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో 1404 ఫాస్లీ లో అప్పటి నైజాం నవాబు భువనగిరి పెద్ద చెరువును సుమారు 240 ఎకరాలలో నిర్మించారు. అప్పట్లో తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ లేక్ ప్రొటెక్షన్ కమిటీ మెట్రోపాలిటన్ కమిషనర్ ఆదేశాల మేరకు 2016లో ప్రతి చెరువు కుంటలు, నాలాలను రెవెన్యూ అధికారులతో పాటు చిన్ననీటి పారుదల శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, హెచ్ఎండిఏ అధికారులతో పాటు వేరా అధికారులు కలిసి ఆయా మండలాలలోని రెవిన్యూ రికార్డులను పరిశీలించి, చెరువుల, కుంటల పరిదులలో కలిగి ఉన్న శికం భూములు, ఎక్ ఫస్లా భూముల సర్వే నెంబర్లను సూచిస్తూ అందులో ఏవేని ఎక్ ఫస్లా సాగుకు యోగ్యమైన సర్వే నెంబర్ల ఏరియాలను గుర్తించి ఎఫ్ టి ఎల్ పరిధి, బఫర్ జోన్ పరిధిని నిర్ణయిస్తూ సూచికలను పెట్టాల్సిందిగా లేక్ ప్రొటెక్షన్ కన్వీనర్ లేఖనంబర్ హెచ్ఎండిఏ 613/ఎల్ పి సి సెల్/హెచ్ఎండిఏ 2013 తేదీ..06-2016 న ఉమ్మడి నల్గొండ జిల్లా కలెక్టర్లతో పాటు వివిధ కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే భువనగిరి పెద్ద చెరువులో కలిగి ఉన్న విలువైన భూములపై కన్నేసిన ఇన్ క్రెడబుల్ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఏకంగా చెరువు మధ్యలో కట్టలు వేసి, డాంబర్ రోడ్లు వేసి ప్లాట్లు చేసి విక్రయించిన విషయం అధికారుల అందరికీ తెలిసినప్పటికీ ఎవరు ఎటువంటి చర్యలు చేపట్టలేదని ప్రజల ఆరోపిస్తున్నారు. అంతేగాక ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ పరిధిలో అక్రమంగా వెలిసిన వెంచర్లకు హెచ్ఎండి అధికారులు అనుమతించడం, భువనగిరి సబ్ రిజిస్టర్, రిజిస్ట్రేషన్ చేయడం, భువనగిరి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, చూసి చూడనట్లు వ్యవహరించడం నిర్మాణ అనుమతులు మంజూరు చేయటం పరిపాటుగా మారింది. ప్రస్తుతం భువనగిరి పెద్ద చెరువు 240 ఎకరాలలో కలిసింది పోయి గ సగం చెరువు భూమి కబ్జాలకు గురైందని ప్రజల ఆరోపిస్తున్నారు. అంతేగాక భువనగిరి పరిధిలోని అమ్మకుంట, బైరవోనికుంట, తీనం చెరువు, యాదన్న చెరువు, నల్లకుంట, గచ్చిబవి కుంట, ఉప్పలకుంటలకు చెందిన భూములు కాలగర్భంలో కలిసిపోయినట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. అంతేకాక జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి కూత పెట్టు దూరంలో ఉన్న కుంటలను చనువు చేసిన ఇన్ క్రీడబుల్ రియల్ ఎస్టేట్ వ్యాపారి ప్లాటుగా మారుస్తున్నాడని అప్పట్లో సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన ఎవరు పట్టించుకోలేదని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. అంతేగాక కాలేశ్వరం ప్రాజెక్ట్ కాలువ భూములను కూడా ఆక్రమించి ప్లాట్లుగా చేసే క్రయింగ్ కిరణాలు జరిపిన కొన్ని సంవత్సరాల తదనంతరం కాలేశ్వరం అధికారులు రియల్ ఎస్టేట్ వ్యాపారి భూముల నుండి కాల్వ తీయటమే గాక కలెక్టరేట్ కార్యాలయం పక్కన బ్రిడ్జి కట్టడం తెలిసిందే. అయితే ఇటీవల కాలంలో కాలేశ్వరం ప్రాజెక్టు అధికారులు సర్వే చేసి కాలేశ్వరం కాలువ భూమిని ఆక్రమించిన అతనిపై, ప్రభుత్వ కుంటలను ధ్వంసం చేసిన కుంటల పునరుద్ధరణపై అతని అతనిపై ఎటువంటి చర్యలు చేపట్టలేదని పట్టణ ప్రజల అరపిస్తున్నారు. ఇదిలా ఉండగా భువనగిరి మండలంలో అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం 60 చెరువులు కుంటలు ఉన్నాయి. బీబీనగర్ మండలంలో కలిగివున్న పెద్ద చెరువు 407 ఎకరాలలో విస్తరించి ఉంది, అదేవిధంగా ఇస్రాయేపల్లి కుంట 25 ఎకరాలలో, పడమటి సోమవారం చెరువు 162 ఎకరాలలో, రావుల కుంట 19 ఎకరాలలో, ఏపాలకుంట 35 ఎకరాలలో విస్తరించి ఉంది. రాఘవపూర్ చెరువు బొల్లెపల్లి కాల్వ 800 ఎకరాలు, బిబి సాహెబ్ చెరువు 283 ఎకరాలు, బర్లోని కుంట 88 ఎకరాలు, పిల్లోని కుంట 6 ఎకరాలు, రుద్రవల్లి ఆనికట్టు ఛానల్ మావిడి కుంట 25 ఎకరాలు, వెంకిర్యాల పెద్ద చెరువు 1011 ఎకరాలు, ఎధుల చెరువు 173 ఎకరాలలో విస్తరించిఉన్నాయి. అంతేగాక అదే మండలంలోని అన్నంపట్ల గ్రామ పరిధిలో కలిగి ఉన్న మూడు చెరువులలో 90 ఎకరాలు, బ్రాహ్మణ పెల్లి పరిధిలో కలిగి ఉన్న మూడు చెరువులు 210 ఎకరాలలో విస్తరించి ఉన్నాయి. మగ్గంపల్లి నాలా 43 ఎకరాలు మగ్గంపల్లి గొల్లగూడ ఎర్ర కుంట 71 ఎకరాలు, రావి పహాడ్ షామీర్ పేట్ మాదారం శ్రీరామ్ సాగర్ చెరువు 66 ఎకరాలు, జంపల్లి చెరువు 84 ఎకరాలు, చిన్న రావులపల్లి చింతలచెరువులు 288 ఎకరాలలో విస్తరించి ఉన్నాయి. అదేవిధంగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని అనేక చెరువులు, కుంటల, నాలాల పరిధిలో వేలాది ఎకరాలు కలిగి ఉన్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం ఏర్పాటు చేసిన లేక్ ప్రొటెక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సర్వే చేయించి అన్యక్రాంతమైన వేలాదికరాల చెరువుకుంటల నాలాల భూములను తిరిగి స్వాధీన పరుచుకునేందుకు హైదరాబాదులో ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా సంస్థ లాంటి సంస్థను జిల్లాలకు విస్తరింప చేయాలని, అక్రమార్కులు కబ్జా చేసుకున్న ప్రభుత్వ శకం భూములను తిరిగి స్వాధీనపరచుకోవాలని టి పి సి సి ప్రధాన కార్యదర్శి ప్రమోద్ కుమార్ ప్రభుత్వంతో డిమాండ్ చేస్తున్నారు.

## హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలుగుభాషా దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



తెలుగు భాష తీయదనం తెలుగుజాతి గొప్పదనం తెలుసుకున్న వాళ్లకు తెలుగే ఒక మూలధనం అని ఒక కవి ఏనాడో అన్నారని, జన్మనిచ్చిన తల్లిదండ్రులు నేర్పించిన భాష తెలుగు అని తెలుగు భాషను మరచిపోతే వాళ్లను మరిచిపోయినట్లు అని అందుకే తెలుగు భాషను మరవకుండా తల్లిదండ్రుల రుణం తీర్చుకోవాలని హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. జోష్ణ ప్రభ అన్నారు. గిడుగు రామమూర్తి పంతులు జయంతి పురస్కరించుకొని హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డా. కె.జ్యోత్స్నప్రభ అధ్యక్షత వహించగా కార్యక్రమం కనుల పండుగ నిర్వహించారు. ఈ రోజును వాడుక మాటల పండుగ అని సంబోధిస్తూ భాషోద్యమానికి జీవితాన్ని ధారపోసిన ధన్యజీవి గిడుగు రామమూర్తి అని కొనియాడారు. తెలుగు భాష ఔన్నత్యాన్ని చాటిచెప్పే ఈ చక్కటి కార్యక్రమాన్ని కళాశాల తెలుగుశాఖ అధ్యక్షులు డా. బి.నరసింహ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కే. జ్యోత్స్న ప్రభ మాట్లాడుతూ అమ్మానాన్న అనే పిలుపులో అనురాగం ధ్వనిస్తుందని మమ్మీ డాడీ అనే పదాల్లో ఆ మాధుర్యం ఉండదన్నారు. పర భాష జ్ఞానాన్ని సంపాదించుకోని తెలుగు భాషలోనే సంభాషించాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రపంచాన మేధావులు మన పలుకులను మెచ్చుకున్నారని, పొరుగు రాష్ట్ర కవులు సైతం తెలుగును తెగ పొగిడారని ఆమె గుర్తు చేశారు. అభివృద్ధికి ఉండాలి నింగే హద్దు అని ఆ క్రమంలో అది భాషా జాలాలను మింగే యొద్దని ఆమె హితవు పలికారు. తెలుగు అధ్యాపకులు డా.గంజి శశిధర్, డా.జి.వెంకటలక్ష్మి, ఏ.యాదయ్య,ఏ.మల్లేశం బి.జెడ్.సి ప్రథమ సంవత్సరం విద్యార్థిని భార్గవి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని తెలుగు భాష పట్ల తమకున్న మమకారాన్ని చాటుకున్నారు.

## ఎల్అర్ఎస్ తపని సరి అక్రమ వ్యాపారులపై ఉక్కు పాదం

టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి



తిరుమలగిరి మున్సిపాలిటీతో పాటు మండల పరిధిలో ఉన్న ఇండ్లు ప్లాట్ల యజమానులు, రైతు లు తమ భూములకు ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకోవాలని తిరుమలగిరి మండల ఇన్చార్జి తహశీల్దార్ జాన్ మహ్మద్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్లాట్లు ఇండ్ల స్థలాలు క్రమబద్ధీకరణ కోసం ఇంటి నిర్మాణం కోసం ఎల్అర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. అలాగే తిరుమలగిరి మున్సిపల్ పరిధితో పాటు మండల పరిదిలో వాగుల నుండి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే చట్టపరమైన కేసులు తప్పవని ఆయన హెచ్చరించారు. అనుమతి లేకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రాత్రివేళలో ఎలాంటి అక్రమ రవాణాలు చేసిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. అనుమతి తప్పనిసరి అని ఆయన అన్నారు. గ్రామాల్లో విచ్చలవిడిగా మట్టి తవ్వకాలను చేపడితే అట్టి వారిపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో ఇసుకతో పాటు మట్టి రవాణాకు కూడా సంబంధిత అధికారుల నుండి అనుమతి తీసుకోవాలని కోరారు. ఇప్పటివరకు తాము ఇసుక రవాణా కోసమని మట్టి తవ్వకాల కోసం గానీ ఎవరికి అనుమతి ఇవ్వలేదని ఆయన అన్నారు. పేద ప్రజలకు అందవలసిన ప్రభుత్వ బియ్యాన్ని రేషన్ డీలర్లు గాని వ్యాపారులు గాని కొనుగోలు చేస్తే వారిపై కేసు నమోదు చేయడం తథ్యమని అన్నారు. వీరి అక్రమ రవాణా పై తమకు ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు . గ్రామాల్లో కొంతమంది రేషన్ బియ్యాన్ని గుట్టుచప్పుడు కాకుండా కొనుగోలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయని ఇప్పటికైనా అట్టి వ్యాపారుల సమాచారాన్ని తమకు అందివాలని ఆయన కోరారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066